# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



రిపోర్టర్లు కావలెను

ప్రజా గొంతుక ఛానెల్ లో రెండు తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గాలకు రిపోర్టర్లు కావలెను.

అనుభవం ఉండి సమస్యల పక్షాన నిలబడే వారికి ప్రాధాన్యత

ప్రజా గొంతుక CONTACT 9948686969 9676333440



తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక: 548 (కంప్లిమెంటరీ కాపీ) పేజీలు :మంగళవారం 20 మే 2025

DIGITAL EDITION


## ఇందిర సౌర గిరి జల వికాసం

# ప్రారంభించిన సీఎం

## రైతులకు ఉచితంగా సోలార్ పంపుసెట్లు:



ప్రజా గొంతుక డెస్క్ 'ఇందిర సౌర గిరి జల వికాసం' పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. నాగర్కర్నూల్ జిల్లా మాచారంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అటవీ హక్కుల చట్టం కింద 6.69 లక్షల ఎకరాలకు పోడుపట్టాలు మంజూరు చేశారు.మేరకు ఇక 'ఇందిర సౌర గిరి జల వికాసం' పథకంపై లబ్దిదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని సీఎం అన్నారు. సోలార్ పంపుసెట్లతోపాటు పొలంలో సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసుకుని అదనపు ఆదాయం అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. పరిసర ప్రాంతాల గిరిజనులకు లబ్ధిదారులు పథకంపై అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. అచ్చంపేట నియోజకవర్గాన్ని దేశంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. నియోజకవర్గంలో రైతులందరికీ సోలార్ పంపుసెట్లను పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సోలార్ విద్యుత్ ద్వారా అదనపు ఆదాయం వచ్చేలా చర్యలు చేపట్టాలని, విద్యుత్ పంపుసెట్ల స్థానంలో సోలార్ పంపుసెట్లు ఏర్పాటు చేయాలని సూచించారు. సీఎం వంద రోజుల్లో రైతులందరికీ సోలార్ పంపుసెట్ల ఏర్పాటు పూర్తి చేయాలన్నారు. ఇందుకోసం స్పెషల్ ఆఫీసర్ ను నియమించాలని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు సూచించారు.

## ఆమరణ దీక్షకు దిగుతా..



ప్రజా గొంతుక డెస్క్ ఆమరణ దీక్షకు దిగుతా అంటూ షర్మిల సంచలన ప్రకటన చేశారు. విశాఖ ఉక్కు యాజమాన్యానిది నిరంకుశ ధోరణి. డిమాండ్ల సాధనపై రేపటి నుంచి కార్మికులు సమ్మె బాట పడుతుంటే కనీసం దిద్దుబాటు చర్యలకు దిక్కులేదని పేర్కొన్నారు.కార్మికుల సమస్యలు పరిష్కరించాలన్న కనికరం కూడా లేదు. దిక్కున్న చోట చెప్పుకోండనే తీరున యాజమాన్యం వ్యవహరిస్తోందని ఫైర్ అయ్యారు. ఇప్పటికే 2 వేల మంది కాంట్రాక్ట్ కార్మికుల పొట్ట గొట్టిన యాజమాన్యం.. మరో 3 వేల మందిని రోడ్డున పడేసేందుకు కుట్రలు చేయడం దుర్మార్గం.అన్యాయాన్ని ప్రశ్నించిన కార్మికులను సైతం ఉద్యోగాల నుంచి సస్పెండ్ చేయడం దారుణం అన్నారు.

## గర్భిణులకు 51 కోట్లతో ఎన్టీఆర్ కిట్స్



ప్రజా గొంతుక డెస్క్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గర్భిణీ స్త్రీలకు అదిరిపోయే శుభవార్త చెప్పింది చంద్రబాబు కూటమి ప్రభుత్వం. తెలంగాణ రాష్ట్రంలో అమలు జరిగిన కేసీఆర్ కిట్ తరహాలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా కిట్లు ఇచ్చేందుకు సిద్ధమైంది.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవించిన తల్లులకు అందించే ఎన్టీఆర్ బేబీకిట్ల పథకాన్నిపునః ప్రారంభిస్తున్నట్లు చంద్రబాబు నాయుడు ప్రభుత్వం అధికారికంగా ప్రకటన చేసింది.




## రాజీవ్ యువ వికాసానికి రూ.1000 కోట్లు విడుదల

ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మరో గుడ్ న్యూస్ వినిపించారు. రాజీవ్ యువ వికాస పథకానికి నిధులు విడుదలపై అచ్చంపేట వేదికగా శుభవార్త వినిపించారు.నగర్ కర్నూల్ జిల్లాలోని అచ్చంపేటలో సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభం అయిన "ఇందిరా జల వికాస" కార్యక్రమానికి హాజరైన భట్టి.. అనంతరం ఏర్పాటు చేసిన సభలో పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా రాజీవ్ యువ వికాస పథకానికి జూన్ 2న రూ.1000 కోట్ల నిధులు విడుదల చేస్తామని వెల్లడించారు. రాబోయే రోజుల్లో అనేక సంక్షేమ పథకాలు అమలు చేయబోతున్నామని పేర్కొన్నారు. కాంగ్రెస్ అంటేనే పేదల ప్రభుత్వం అని.. ఇందిరమ్మ రాజ్యాన్ని గుండెల్లో పెట్టుకొని కాపాడుకోవాలని ఆయన ఈ మేరకు ప్రజలకు పిలుపునిచ్చారు.

## డిక్లరేషన్ సరే డెడికేషన్ ఏది?



ప్రజా గొంతుక డెస్క్ ఆర్భాటంగా డిక్లరేషన్లు ప్రకటించడమే తప్ప.. అమలు చేసే డెడికేషన్ మాత్రం అస్సలు లేదని కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు.అమలు చేస్తామన్న రైతు డిక్లరేషన్ ఆగమైపోయింది.. బీరాలు పలికిన బీసీ డిక్లరేషన్ దిక్కు లేకుండా పోయిందని.. ఇప్పుడు కొత్తగా నల్లమల డిక్లరేషన్ తెరమీదకు తీసుకొచ్చారని మండిపడ్డారు. పైన పటారం లోన లొటారం డిక్లరేషన్ల పేరిట డంబాచారమని సెటైర్ వేశారు.తాను నల్లమల బిడ్డనని గొప్పలు చెప్పుకునే సీఎం రేవంత్ రెడ్డి.. తనను కలుసుకోవడానికి వచ్చిన అమాయక చెంచు బిడ్డలను అరెస్టు చేసి తన నిరంకుశ నైజాన్ని మరోసారి బయటపెట్టుకున్నాడని హరీశ్‌రావు విమర్శించారు.



## అందాల పోటీలపై ఉన్న శ్రద్ధ పుష్కరాలపై లేదు

ప్రజా గొంతుక డెస్క్ సీఎం రేవంత్ రెడ్డికి అందాల పోటీలపై ఉన్న శ్రద్ధ పుష్కరాల నిర్వహణపై లేదని ఆరోపించారు. పుష్కరాల కోసం ప్రభుత్వం కేటాయించిన రూ.35 కోట్లు ఏ మూలకూ సరిపోవని, ఈ మొత్తంతో సరైన ఏర్పాట్లు చేయడం సాధ్యం కాదని విమర్శించారు. గతంలో కేసీఆర్ సర్కారు గోదావరి పుష్కరాల కోసం రూ.1500 కోట్లు ఖర్చు చేసిన సంగతిని గుర్తు చేస్తూ.. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పుష్కరాలను నిర్లక్ష్యం చేస్తోందని ధ్వజమెత్తారు. పుష్కర ఘాట్లలో రద్దీ ఎక్కువ ఉందని, సరైన సౌకర్యాలు లేక భక్తులు ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం ఈ వైఫల్యానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అలాగే, సీఎం రేవంత్ రెడ్డి హైదరాబాద్‌లో సినిమా ఈవెంట్లు, అందాల పోటీలపై దృష్టి పెడుతూ పుష్కరాల వంటి పవిత్ర కార్యక్రమాలను పట్టించుకోవడం లేదని విమర్శించారు.



## కాంగ్రెస్ నాయకుడి హోటల్ ను ప్రారంభించిన జంగిటి విద్యానాథ్

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం బచ్చన్నపేట మండల కేంద్రంలో నూతన సెంట్రల్ బ్యాంక్ దగ్గర, ఎలక్ట్రికల్ వెహికల్స్ షోరూం పక్కన కాంగ్రెస్ పార్టీ మండల మాజీ ఉపాధ్యక్షుడు దాచేపల్లి రాజయ్య ఏర్పాటుచేసిన నూతన భోజనం హోటల్ ను కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు జంగిటి విద్యానాథ్ కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వయం ఉపాధితో కష్టపడి వ్యాపార రంగాలలో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. హోటల్ కు వచ్చిన కస్టమర్లకు నాణ్యమైన భోజనాని అందించి కస్టమర్ల మన్నన పొందాలని కోరారు. ఈ సందర్భంగా మండల ప్రధాన కార్యదర్శి అల్వాల ఎల్లయ్య, బచ్చన్నపేట టౌన్ అధ్యక్షుడు కోడూరి మహాత్మ చారి, బాలకిషన్ గౌడ్ ,గుర్రపు బాలరాజు, చెరుకూరి శ్రీనివాస్, దిడిగా రమేష్, సిద్ధులు, కర్ణాకర్, గణపతి తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు అండగా పోతుల రాములు యాదవ్...



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం గత కొన్ని సంవత్సరాలుగా పోచన్నపేట గ్రామంలో నిరుపేద కుటుంబాలకు మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందిస్తూ అండగా నిలుస్తున్న సామాజికవేత్త ,కాంగ్రెస్ పార్టీ నాయకుడు పోతుల రాములు యాదవ్ మరో కుటుంబానికి అండగా నిలిచారు.పోచన్నపేట గ్రామం లో ఇటీవల మృతి చెందిన గద్దోజ్ శ్రీనివాస్ చారి కుటుంబాన్ని పరామర్శించి ,నేనున్నానని మనోధైర్యాన్ని నింపి ఆర్థిక సాయం గా రూపాయలు 5000 వారి ఇంటికి వెళ్లి అందించారు. ఈ సందర్భంగా ఆ కుటుంబ సభ్యులు మాట్లాడుతూ ఆపదలో ఉన్న మా ఇంటికి వచ్చి అడగకుండానే ఆర్థిక సహాయం అందించిన పోతుల రాములు యాదవ్ కు ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు రామచంద్రం, బుడిగే.కోక్కల కొండ బాబు, గద్దోజ్ ఉప్పలయ్య చారి ,వస్పరి నర్సింలు, రవీంద్ర చారి ,రామచంద్రం బుడిగే, కోక్కల కొండ లింగం,ఉప్పలయ్య చారి,భాస్కర్ డాక్టర్, దత్రపు లాజర్,మంత్రి సిద్ధులు, కోక్కల కొండ బాబు ,మెరుగు సాంబయ్య, సిద్ధులు,నర్సింగ ఎల్లయ్య, మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## బోడిపుడి భవనంలో పుచ్చలపల్లి సుందరయ్య 40 వర్ధంతి వేడుకలు



ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర స్థానిక బోడెపుడి భవనంలో కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 40 వర్ధంతిని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పచ్చలపల్లి సుందరయ్య చిత్రపటానికి మధిర డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుందరయ్య ప్రజా ప్రజా ప్రతినిధిగా ఎలా ఉండాలో చేసి చూపించే ప్రజాప్రతినిధులుగా ఆదర్శంగా నిలిచాలన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు శీలం నరసింహారావు పట్టణ మండల కార్యదర్శి మందా సైదులు టౌన్ కమిటీ సభ్యులు పాపినేని రామన్న రాధాకృష్ణ మండవ ఫణీంద్ర కుమారి సుకూర్ సుందరయ్య పెంటి వెంకటరావు, ఆది వెంకటేశ్వరరావు మల్లాచారి వడ్రానప మధు వెంకట్రావు వద్దండు సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.




## కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి

జోగులాంబ గద్వాల్ జిల్లా ప్రతినిధి/ప్రజా గొంతుక జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో హమాలీల అడ్డా దగ్గర కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ వెంకటస్వామి. ఆయన జీవితాన్ని గురించి మాట్లాడుతూ ప్రజలే ప్రాణంగా ఉద్యమమే ఊపిరిగా ఆశయాలే గీటురాయిగా ఆదర్శానికి ఆకారంగా కడదాక నడయాడిన కమ్యూనిస్ట్ వైతాలీకుడుగా పేరుగాంచారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు ఉప్పేరు నరసింహ హమాలీ యూనియన్ నాయకులు ఆంజనేయులు, నరసింహులు, తిరుపతన్న, లక్ష్మన్న, వెంకటన్న తదితరులు పాల్గొన్నారు.

# పుచ్చలపల్లి సుందరయ్య ఆశయాలను కొనసాగిస్తాం




ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- సిపిఎం పార్టీ నేత, మహానాయకుడు కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతిని అచ్చంపేట పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సైదులు యాదవ్ అధ్యక్షత వహించగా, గింజల మార్కెట్ హమాలీ సంఘం అధ్యక్షుడు లక్ష్మయ్య సుందరయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు దేశ్యనాయక్ మాట్లాడుతూ “సుందరయ్య నెల్లూరు జిల్లా అలగానిపాడు గ్రామంలో భూస్వామ్య కుటుంబంలో జన్మించి, తన భూములను పేదలకు పంచి, నిరాడంబర జీవితం గడుపుతూ ప్రజల కోసం జీవితాన్ని అర్పించిన మహానాయకుడు” అని కొనియాడారు.అంతేకాక, సుందరయ్య 20 సంవత్సరాలపాటు పార్లమెంట్, అసెంబ్లీల్లో ప్రజల సమస్యలపై అనర్గళంగా మాట్లాడారని, ఆయన నిజాయితీ, త్యాగ స్ఫూర్తికి నెహ్రూ వంటి నాయకులు సైతం ప్రశంసలు అందించిన దృష్టాంతాలను గుర్తు చేశారు. ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తోందని, వ్యవసాయ చట్టాల ద్వారా రైతులను భూముల నుంచి వేరు చేయాలనే కుట్ర జరుగుతోందని విమర్శించారు. కార్మిక హక్కులను కాలరాసే విధంగా నూతన లేబర్ కోడ్లను తీసుకొస్తున్న కేంద్ర ప్రభుత్వాన్ని ప్రజలు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగం కల్పించిన హక్కుల్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని, ప్రజలను చైతన్యవంతం చేస్తూ ఎర్రజెండా పార్టీలు ముందుకు నడిపించాలని ఎల్. దేశ్యనాయక్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నేతలు జంగయ్య, రాములు, శివకుమార్, గింజల మార్కెట్ కార్యదర్శి రేణు గౌడ్, వెంకటయ్య, రవి నాయక్, తులసిరాం, లచ్చిరాం, పాండురాజు, బీమ్లు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



## పిడుగుపాటుకు రెండు కాడెద్దులు మృతి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి (మల్దకల్ )జోగులాంబ గద్వాల్ జిల్లా మల్దకల్ మండలం మద్దెలబండ గ్రామంలో ఆదివారం సాయంత్రం ఉరుములు మెరుపులతో కూడిన వర్షానికి రైతు సౌటిబావి నరసింహులుకు చెందిన రెండు కాడెద్దులు మృతి చెందాయి. వీటి విలువ అందజా లక్షా ఇరవై వేలు ఉండొచ్చని రైతు తెలిపాడు. రైతు కుటుంబానికి జీవనదారమైన రెండు కాడెద్దులు మృతి చెందడంతో లబోదిబో మని బోరున విలపించాడు. అట్టి రైతును విపత్తుల నష్టపరిహారం క్రింద ప్రభుత్వపరంగా ఆదుకోవాలని కుటుంబీకులు, గ్రామస్తులు కోరారు.



## పేద యువతి పెళ్లికి పుస్తె మట్టెలు

అందజేసిన కాంగ్రెస్ పార్టీ జిల్లా యువ నాయకులు కందిమల్ల గోపాల్ రెడ్డి


భువనగిరి.మే 19 ప్రజా గొంతుక ప్రతినిధి.యాదాద్రి భువనగిరి జిల్లాలోని.రామన్నపేట మండలంలోని నీర్నెముల గ్రామానికి చెందిన నిరుపేద యువతి పెళ్లికి కాంగ్రెస్ పార్టీ జిల్లా యువ నాయకులు కందిమల్ల గోపాల్ రెడ్డి ఆర్థికంగా సాయం చేసి దాతృత్వం చాటుకున్నాడు. గ్రామానికి చెందిన కాంగ్రెస్ యూత్ నాయకులు నోముల కృష్ణ చెల్లెలు పుష్పలత అనే యువతికి పెళ్లి నిశ్చయమైంది. నిరుపేద కావడంతో విషయం తెలుసుకున్న గ్రామానికి చెందిన కందిమల్ల గోపాల్ రెడ్డి సహాయం చేసేందుకు ముందుకొచ్చాడు. శ్రీ సాయిరామ పంక్షన్ హాల్ రామన్నపేట లో జరిగిన వివాహంలో పాల్గొని పెళ్లి కుమార్తె పుష్పలత కు పుస్తే మెట్టెలు, పెళ్లి చీరను అందజేశారు. నిరుపేద కుటుంబానికి సహాయం చేసిన కందిమల్ల గోపాల్ రెడ్డి ని పెళ్లి కుమార్తె కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముత్యాల శివ,నోముల స్వామి, చిప్పలపల్లి స్వామి, నోముల శివ,చిప్పలపల్లి ఉపేందర్,సుర్వి శివ, నోముల శంకర్,నోముల అశోక్ తదితరులు పాల్గొన్నారు




## పంచల వేడుక కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు డా వాసిరెడ్డి రామనాథం

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు బోనకల్ మండలం బ్రాహ్మణపల్లి గ్రామంలో మందడపు వెంకటేశ్వరావు (లేటు) అరుణ దంపతుల కూతురు రమ్య వారి కుమారుడు యశ్వంత్ పంచల వేడుకల్లో పాల్గొని యశ్వంత్ ను ఆశీర్వదించిన తెలుగు దేశంపార్టీ. రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం. ఈ కార్యక్రమంలో పాటిబండ్ల సుబ్బారావు కొంగర జగన్ మోహన్ రావు వనమా అశోక్ కుమార్ కొంగర వెంకటకృష్ణ సాధినేని సురేష్ చెరుకూరి బాబు వ%శీ%గర రామరావు మరియు యశ్వంత్ వారి మేనమామ మందడపు శ్రీకృష్ణ మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఆదరణ సేవ ఫౌండేషన్ లో పెళ్లి రోజు సందర్భంగా అన్నదానం






ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావుమధిర పట్టణం సుశీల డిగ్రీ కాలేజ్ రోడ్ లో ఆదరణ సేవా ఫౌండేషన్ నందు ఎర్రుపాలెం వాస్తవ్యులు నందనంపాటి మురళీకృష్ణ శ్రీమతి గీత 20వ పెళ్లిరోజు సందర్భంగా ఈరోజు వృద్ధులకి మతిస్థిమితం లేని వారికి కేక్ కటింగ్ పండ్లు స్వీట్లు మహోన్నతమైన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆదరణ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సి భోజనం అందజేసిన మురళీకృష్ణ గీత దంపతులకి ప్రత్యేక ధన్యవాదాలు మరియు పెళ్లిరోజు శుభాకాంక్షలు ఇలాంటి పెళ్లి రోజులు మరెన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఎల్లప్పుడూ ఆనందంగా ఉండాలని భగవంతుని కోరుకున్నారు.మధిర రెస్క్యూ టీం ఆదరణ ఫౌండేషన్ 9963115303 నిస్సి.

## తరగతి గది నిర్మాణానికి శంకుస్థాపన




ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో10 వ వార్డులో ( బీసీ కాలనీలో ) ప్రైమరీ స్కూల్ ఐదో తరగతి గది శంకుస్థాపన కార్యక్రమం సోమవారం రోజు చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య,వైస్ ఛైర్మన్ ఆకుల ఇంద్రసేనా రెడ్డి మరియు మున్సిపల్ మాజీ చైర్మన్ వెన్ రెడ్డి రాజు,మునుగోడు ఎన్నికల సమన్వయకర్త పబ్బు రాజు గౌడ్ చేతుల మీదుగా చేయడం జరిగినది.ఇట్టి కార్యక్రమంలో మాజీ స్థానిక కౌన్సిలర్ బొడిగే అరుణ బాలకృష్ణ గౌడ్,ఎంఈఓ గురువారావు,ప్రైమరీ స్కూల్ ఇన్చార్జ్ హెడ్మాస్టర్ హర్షవర్ధన్ ఏఈ నితీష్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బోయ దేవేందర్, మున్సిపల్ అధ్యక్షులు నరసింహ గౌడ్ ,రామాలయం చైర్మన్ బొబ్బిళ్ళ మురళి,షాధిఖాన చైర్మన్ కరీం,మాజీ కౌన్సిలర్ కాసర్ల మంజుల శ్రీనివాస రెడ్డి ,కొయ్యడు సైదులు గౌడ్ ,పబ్బు శ్రీకాంత్ గౌడ్, చింతల సాయిలు,ఎండి ఖయ్యూం ఆవుల యేసు,ఎండి ఎజాస్,చాంద్ పాషాబత్తుల విప్లవ కుమార్,దేప రాజు మలిగం మల్లేష్ మహేష్ బండమీది వెంకటేష్ చింతకింది గణేష్ ముత్యాల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు పక్కన కార్యకర్తలతో కలిసి టీతాగుతున్న మాజీఎమ్మెల్యేలు.



ప్రజాగొంతుక (పాపన్నపేట మే 19)పాపన్నపేట... టీ స్టాల్ లో కార్యకర్తలతో కలిసి టీ తాగిన మెదక్ మాజీ ఎమ్మెల్యేలు పద్మా దేవేందర్ రెడ్డి.. పట్లోళ్ల శశిధర్ రెడ్డి.సోమవారం నాడు పాపన్నపేట మండలం పరిధిలోని పలు గ్రామాలలో ప్రవేట్ ఫంక్షన్లకు బయలుదేరగా మండల కేంద్రమైన పాపన్నపేటలోని టీ స్టాల్ లో కార్యకర్తలు, నాయకులతో కలిసి టీ త్రా గారు,దీనితో కార్యకర్తలు హ్యాపీగా ఫీల్ కావడంతో పాటు నూతన ఉత్తేజ%శీ% కలిగింది,మరికొందరు వారితో సాధక బాధకాలు చెప్పుకొన్నారు, మండల నాయకులు శ్రీనివాస్ రెడ్డి, సోములు. మాజీ ఆలయ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, ఏ ఎం సి చైర్మన్ వెంకట్ రెడ్డి,మాజీ సర్పంచులు గురుమూర్తి గౌడ్, లింగారెడ్డి, విజయ తిరుపతిరెడ్డి. బాబాగౌడ్ లక్ష్మీ అంటోని, నాయకులు వెంకటేశం సాయి రెడ్డి, ఎకోబా, పంతులుకేషన్, భుజంగ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు..



## తెలంగాణ సాయుధ పోరాట యోధుడు పుచ్చలపల్లి సుందరయ్యకు జోహార్లు

గోశిక కరుణాకర్ సిపిఎం పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ కార్యదర్శి

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ సాయుధ పోరాట యోధుడు మహామనిషి.దక్షిణ భారతదేశ కమ్యూనిస్టు పార్టీ ఉద్యమ నిర్మాత.ఆదర్శమూర్తి పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి సందర్భంగా సిపిఎం పార్టీ ఉద్యమ కేంద్రమైన భువనగిరి జిల్లా ఆఫీసు నందు పుచ్చలపల్లి సుందరయ్య విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపల్ కమిటీ తరపున పాల్గొని నివాళులర్పించడం జరిగింది.ఈ సందర్భంగా భువనగిరి జిల్లా ఆఫీస్ నందు విప్లవోద్యమ లో అసువులు బాసిన త్యాగదనులను స్మరించుకుందాం.వారి ఆశయాలను పునరంకితమవుదాం.ఎర్ర జెండా వెలుగునీడ లో మహాప్రస్తావాన్ని కొనసాగిద్దాం. ఈ నేపథ్యంలోనే వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట అమరవీరుల కుటుంబాలకు. ఉద్యమంలో మరణించిన అమరవీరులకు. పార్టీ ప్రస్థానంలో శత్రుముకల చేతుల్లో హత్యకు గురైన వీర యోధుల కుటుంబాలు సమకాలిన విప్లవ మార్గంలో జిల్లా స్థాయిలో పనిచేస్తూ భౌతికంగా దూరమైన కామ్రేడ్స్ కుటుంబాలతో ఆత్మీయ సమావేశాన్ని కూడా ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సభకు చౌటుప్పల మున్సిపల్ కమిటీ కార్యదర్శి గోశిక కరుణాకర్. జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా. నాయకులు బండారు నరసింహ. బత్తుల దాసు. బొడ్డు అంజిరెడ్డి. అవ్వారీ గోవర్ధన్. తదితరులు పాల్గొనడం జరిగింది.

## బిజెపి మండల కమిటి విస్తరణ



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ సోమవారం రోజు న చౌటుప్పల్ మండల బిజెపి అధ్యక్షులు కారంకొండ అశోక్ ఆధ్వర్యంలో మండల కమిటీ విస్తరణ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఉపాధ్యక్షులుగా:నాటి మల్లేశం గౌడ్,పొట్టబత్ని బలరత్నం,ఉదరి దివ్య, పులిగిల్ల శ్రీనివాస్ చారి,పర్నే శ్రీనివాస్ రెడ్డి,ప్రధాన కార్యదర్శులుపబ్బతి శేఖర్ గౌడ్,యాస అశోక్ రెడ్డికార్యదర్శులుజిబర్మా నాగరాణి,చింతల ఎలేష్ యాదవ్,పగిళ్ల లింగారెడ్డి, కొలను జనార్దన్ రెడ్డి,బాలగోని లింగస్వామి యాదవ్కోశాధికారి ఎరుకల కల్పన కార్యవర్గ సభ్యులువనం సత్యనారాయణ,తోకల మహేందర్ రెడ్డి,కొయ్యాడ స్వామి గౌడ్,ఆకారపు శివ,బద్దం రవీందర్,బోయ అంజలి,తాటి అశ్విని,కంచర్ల పవిత్ర,పకీరు పారిజాత,పసనగోని గీత మొదలగు వారిని నియమించడం జరిగిందని అధ్యక్షులు కైరంకొండ అశోక్ తీయజేశారు.వారు మాట్లాడుతూ ఈసమావేశంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేస్తూ, నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఘనంగా మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ పెళ్లిరోజు వేడుక.




ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావుమధిర బి ఆర్ ఎస్ పార్టీ ఇన్చార్జి మాజి జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు వసంత రాణి దంపతుల పెళ్లిరోజు సందర్భంగా మధిర టిఆర్ఎస్ పార్టీ నాయకులు వారి నివాసం వద్ద ఘనంగా పెళ్లి రోజు వేడుకలు నిర్వహించడం జరిగింది.వేడుకలలో బి ఆర్ ఎస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు హాజరై కేక్ కట్ చేపించి వారికి తినిపించి పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలియజేశారు.ఇలాంటి పెళ్లి రోజులు మరెన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న మాజీ ప్రజా ప్రతినిధులు పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు హాజరైనారు.

## మదర్ తెరిస్సా సేవాసదనమునందు అన్న వితరణ



ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావుమధిర వాస్తవ్యులు కె రాజు వెంకటరమణ మదర్ థెరిస్సా సేవాసదనము మానసిక దివ్యాంగుల పునరావాస కేంద్రము నందు అన్న వితరణ చేసినారు.రాజు వెంకటరమణ మీరు మీ కుటుంబ సభ్యులు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో చల్లగా ఉండాలని కోరుకుంటూ మానసిక దివ్యాంగ పిల్లల తరపున దేవుని ప్రార్థిస్తున్నాము రాజు వెంకటరమణ మదర్ థెరిస్సా సేవాసదనము మానసిక దివ్యాంగుల పునరావాస కేంద్రం నందు మానసిక దివ్యాంగ పిల్లలకు అన్న వితరణ చేసింది మీకు హృదయపూర్వక ధన్యవాదములు కృతజ్ఞతలు.మదర్ థెరిస్సా సేవాసదనము మానసిక దివ్యాంగులు పునరావాస కేంద్రము మధిర. 8328226423 9000328300.

# కాంగ్రెస్ పార్టీ వీడి బిఆర్ఎస్ పార్టీ లోకి భారీ చేరికలు



ప్రజా గొంతుక, పరిగి డివిజన్ ప్రతినిధి (విజయ్ కుమార్)పరిగి నియోజకవర్గ, కుల్కచర్ల మండల పరిధిలోని, పీరంపల్లి గ్రామానికి చెందిన, 20 మంది కాంగ్రెస్ శ్రేణులు పార్టీని వీడి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరినరు,బిఆర్ఎస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు,ఈ సందర్భంగా కార్యకర్తలు మాట్లాడుతూ,కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు, పథకాలు అమలు చేయలేకపోవడంతో కాంగ్రెస్ ఎమ్మెల్యే కు ఓట్లు వేయించి మోసం చేశారని గ్రామంలో తలెత్తి తిరగలేక, గ్రామంలోని ప్రజలు అడిగే ప్రశ్నలకు జవాబులు చెప్పలేక బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు కాంగ్రెస్ నాయకులు ,కార్యకర్తలు తెలిపారు.గతంలో బిఆర్ఎస్ పార్టీ ఇచ్చిన పథకాలు మాత్రమే ఉన్నాయని వాటినికూడా కొన్ని పథకాలు రద్దు చేశారని అన్నారు. తిరిగి బిఆర్ఎస్ పార్టీని అధికారంలోకి తీసుకుని వచ్చి ప్రజలకు బిఆర్ఎస్ పార్టి తరపున సేవాచేస్తామని అన్నారు.అనంతరం,మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయ్యి 18 నెలలు కావస్తుంది ఇప్పటివరకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫలం అయ్యారని కాలయాపన చేస్తున్నారని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ ఏర్పాటు కు కృషిచేసి ఎన్నో త్యాగాల ఫలితంగా తెలంగాణ ను తెచ్చుకొని తెలంగాణ ప్రాంత ప్రజలకు ఎన్నో పథకాలు తెచ్చి ప్రజలను ఆదుకొందని అన్నారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని అక్రమంగా కేసులు పెట్టి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు.ప్రజల పక్షన బిఆర్ఎస్ పార్టీ నిలబడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కిరాణం అండ్ జనరల్ అసోసియేషన్

## నూతన అధ్యక్షులుగా కాంశెట్టి వెంకటేశం గుప్తా



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ చౌతుప్పల్ కిరాణం అండ్ జనరల్ అసోసియేషన్ నూతన పాలకమండలి ప్రమాణ స్వీకార మహెూత్సవం సోమవారం రోజున కిరాణా అండ్ జనరల్ అసోసియేషన్ భవనములో జరిగినది. నూతన అధ్యక్షులుగా కాంశెట్టి వెంకటేశం గుప్తా, ఉపాధ్యక్షులుగా కైరం కొండ వెంకట నరసయ్యమరియు ఊర కృష్ణమూర్తి గుప్తా ప్రధాన కార్యదర్శిగా లింగాల లింగస్వామి గౌడ్, కోశాధికారిగా తడక మల్ల శ్రీనివాస్ గుప్తా,ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా గుత్తా సురేందర్ రెడ్డి,బి వీరోజి, సహాయ కార్యదర్శులుగా చల్లా మహేందర్ రెడ్డి,సముద్రాల శ్రీనివాస్ గుప్తా,సంయుక్త కార్యదర్శిగా గోరంటి నరసింహారాజు,కార్యవర్గ సభ్యులుగా ఉప్పల కృష్ణ గుప్తా,ఎర్ర వెంకటేష్ గౌడ్,గట్టు సాయికిరణ్ గుప్తా,గుడుగుంట్ల వెంకటేష్,మంచి కంటి శంకర్ గుప్తా,గౌరవ అధ్యక్షులుగా ఢిల్లీ శంకర్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు.గౌరవసలహాదారులుగా వీసం చంద్రారెడ్డి,కాంసెట్టి చంద్రశేఖర్ గుప్తా,గోశిక సత్యనారాయణ,గట్టు ప్రభాకర్ గుప్తా ఎన్నిక కావడం జరిగినదిఈ ప్రమాణ స్వీకారమునకు ముఖ్యఅతిథిగా చౌటుప్పల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య హాజరై ఉపన్యసించారు. వాణిజ్యం ఒక యాగం లాగా నిర్వహించాలన్నారు. నాణ్యమైన సరుకులు అందజేస్తూ వినియోగదారుల ప్రశంసలకు పాత్రులు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి మాట్లాడుతూ కిరాణా మరియు నిత్యవసర వస్తువులు ప్రజలకు సరసమైన ధరలకు అందిస్తూ సమాజానికి సేవ చేయడంలో కృషి చేయాలని అన్నారు.ప్రముఖ సాహితివేత్త బడుగు శ్రీరాములు నూతన పాలకమండలిచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల మున్సిపాలిటీ మాజీ చైర్మన్ వెన్ రెడ్డి రాజు,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి,పురపాలిక మాజీ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్,పెద్దింటి బుచ్చిరెడ్డి గుజ్జుల సురేందర్ రెడ్డి,పబ్బు రాజు గౌడ్ బోయ దేవేందర్, కడారి కల్పన,సుర్వి నరసింహ,ఉడుగు మల్లేష్,మంచి కంటి భాస్కర్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# దిగజారుడు రాజకీయాలు మానుకోండి..



కుల్కచర్ల, ప్రజా గొంతుక న్యూస్: వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చింతకాయల జంగయ్య పత్రిక ప్రకటన చేస్తూ ఈ విదంగా మాట్లాడారు.బిఆర్ఎస్ నాయకులు దిగజారుడు రాజకీయాలు మానుకోవాలని హెచ్చరించారు.బిఆర్ఎస్ పార్టీలో ముందు ఉన్నవారిని తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీ నుంచి వచ్చారని మళ్లీ బిఆర్ఎస్ పార్టీ కండువాలు కప్పించడం ఒక బీఆర్ఎస్ పార్టీకి మాత్రమే చెల్లుతుందని హెద్దెవా చేశారు.ముఖ్యంగా పీరంపల్లి గ్రామంలో మొత్తం జనాభాలో బిఆర్ఎస్ పార్టీకి చెందినవారు కేవలం 20 -30 మంది మాత్రమే ఉన్నారు.మళ్లీ వారిని తీసుకెళ్లి కండువాలు కప్పించి కాంగ్రెస్ పార్టీ లోంచి వచ్చారని వారిని బదులం చేయడం సమంజసం సరికాదని దుయ్యబట్టారు.నేడు మీరు కండువాలు కప్పించిన వారిలో ఒక్కరు మినహాయించి తప్ప ఏ ఒక్కరైనా కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ పార్టీలోని కండువా కప్పుకొని ఉన్నవారుగా చూపిస్తే నేను కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తానని సవాల్ చేశారు.అదేవిధంగా ఒకవేళ మీరుగనక నిరూపించకపోతే వారికి కండువాలు కప్పించిన మాజీ మండల నాయకులు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేయాల్సి వస్తుందని ఇది గుర్తుపెట్టుకోవాలని హెచ్చరించారు.ముఖ్యంగా బిఆర్ఎస్ పార్టీ వారికి ఒక సూచనమీరు ఇలాంటి దిగజారుడు రాజకీయాలు చేసినందువల్లే గత అసెంబ్లీ ఎన్నికలలో ప్రజలు మీ పార్టీకి (ఓటు) ఓటమితో తగిన బుద్ధి చెప్పి కాంగ్రెస్ పార్టీకి పట్టం గట్టారని సూచించారు.ఇప్పటికైనామీరు ఇలాంటి పిచ్చివేషాలు మానుకోవాలని పేర్కొన్నారు.

# తెలంగాణ రైతు సంఘం మండల సదస్సు



ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావుఅధిక దిగుబడులు సాధించినా గిట్టుబాటు ధర లేక నష్టపోతున్న రైతులు అందాల పోటీల పేరుతో కోట్ల రూపాయలు ప్రజాధనం ఖర్చు దుమ్ముగూడెం సీతారామ ప్రాజెక్టుకు నిధులు విడుదల చేయాలి జిల్లాకు ముగ్గురు మంత్రులు ఉండి అభివృద్ధిలో శూన్యం తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మాదినేని రమేష్ బొంతు రాంబాబువ్యవసాయ సాగులో రైతులు పంట అధిక దిగుబడులు సాధించినా ప్రభుత్వాలు సరైన గిట్టుబాటు ధరలు కల్పించకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొంతు రాంబాబు ప్రభుత్వాలను విమర్శించారు. మండల కేంద్రమైన ఎర్రుపాలెం లోగల జమలాపురం కేశవరావు మెమోరియల్ కళాశాల నందు కన్నెబోయిన శ్రీనివాసరావు అధ్యక్షతన తెలంగాణ రైతు సంఘం మండల సదస్సును నిర్వహించారు. సిపిఎం పార్టీ ఉద్యమ నిర్మాత పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి సందర్భంగా సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సదస్సు లో రాంబాబు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని నిర్వీర్య పరుస్తుందని భారత వ్యవసాయ రంగంపై సామ్రాజ్యవాదులు కన్నువేశారని మోడీ వాళ్లకు వత్తాసు పలుకుతున్నారని అన్నారు.మిరప విత్తనాలను గ్రా ములలో అమ్ముతున్నారని కంపెనీల విత్తనాలను కొన్ని బ్రాండ్లకు డిమాండ్ సృష్టించి అధిక ధరలు అ మ్మి సొమ్ము చేసుకుంటున్నారని విమర్శించారు. తక్కువ ధరల పేరిట కల్తీ విత్తనాలను అంటగట్టి లాభపడుతున్నారని ప్రతి సంవత్సరం రైతులు కల్తీ విత్తనాలు కొని నష్టపోతున్నారని అన్నారు. విత్తనాలు ఎరువులు పురుగు మందులు అధిక రేట్లకు కొనుగోలు చేసి పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక రైతులు తీవ్రంగా అప్పుల ఊబిలోకి కూరుకుపోయి ఆత్మహత్యలు చేసుకుంటున్నారని అన్నారు. అమెరికా అధ్యక్షుడు ఇండియాలోకి దిగుమతి సుంకం లేకుండా అమెరికా వస్తువులు అమ్ముకోవడానికి మోడీ అవకాశం ఇచ్చారని ట్రంప్ చెబుతున్నారని అన్నారు. వాణిజ్య సుంకాల పెంపుదల పేరుతో వాణిజ్య యుద్ధం ప్రకటించటం ద్వారా భారత దేశంలో వ్యవసాయం మరింత సంక్షోభంలోకి వెళ్తుందని ఆందోళన వ్యక్తపరిచారు. దుమ్ముగూడెం సీతారాం ప్రాజెక్ట్ పూర్తి చేసేందుకు అవసరమైన నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో నిధులు ఇచ్చే మంత్రి నిధులు సమకూర్చే మంత్రి వ్యవసాయ మంత్రి ఉన్నా ప్రాజెక్టు నిర్మాణాలకు పూర్తిస్థాయిలో నిధులు ఎందుకు చేయలేక పోతున్నారో సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. అనంతరం తాసిల్దార్ కార్యాలయం ముందు రైతాంగ సమస్యలు పరిష్కరించాలని రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి అనంతరం తాసిల్దార్ మన్నే ఉషా శారదకు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు దివ్వెల వీరయ్య, డి వై ఎఫ్ ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దాల ప్రభాకర్, రైతు సంఘం నాయకులు గొల్లపూడి పెద్ద కోటేశ్వరావు నల్లమోతు హనుమంతురావు ఆంగోతు వెంకటేశ్వర్లు సగుర్తి సంజీవరావు గామాసు జోగయ్య, నాగులవంచ వెంకట్రామయ్య దూది గం బసవయ్య, రామిశెట్టి సురేష్ షేక్ నాగులమీరా బేతి శ్రీనివాసరావు గౌరాజు రాములు కూడెల్లి నాగేశ్వరరావు చిత్తారు కిషోర్ రామిశెట్టి కోటేశ్వరరావు వెంకట నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# పిలుట్ల గ్రామంలో సిసి రోడ్ల పనులు ప్రారంభం.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, మే 19 :రాష్ట్ర మంత్రివర్యులు దామోదర్ రాజనర్సింహ ఆదేశాల మేరకు నర్సాపూర్ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి మరియు శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పులిమామిడి నవీన్ గుప్తా ఆధ్వర్యంలో పిల్లుట్ల గ్రామానికి సిసి రోడ్లకు 10,00,000లక్ష రూపాయలు మంజూరు కావడం జరిగింది. సోమవారం రోజున సిసి రోడ్ల పనులు ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యువ నాయకులు బుర్ర మురళి గౌడ్, సీనియర్ నాయకులు బండారి నాగేష్,పిల్లి మధు, పెద్దపులి సతీష్,బాసంపల్లి నరసింహులు,తలారి హనుమంత,గులేగారి రవీందర్, సంద్ర విష్ణు, ఈరణ్ లచ్చయ్య మరియు తదితరులు పాల్గొన్నారు.



# గిరిజన తండాలో మృతిని కుటుంబానికి ఆర్థిక సహాయం.

అందించిన శివంపేట మండల తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, మే 19:మెదక్ జిల్లా. శివంపేట మండలం, టిక్య దేవమ్మగూడెం గ్రామపంచాయతీలోని తుక్య తండా లుంసావత్ విఠల్ వారి భార్య శాంతి అనారోగ్యం వల్ల మృతి చెందడం జరిగింది. ఆ బాధిత కుటుంబాని పరమశించిన ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త అలాగే వారి సొంత నిధులు నుండి 5000 వేల రూపాయలు ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం చేయడం జరిగింది. మరియు ఒక నెల సరిపోయే నిత్యవసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో శివంపేట మండల తాజా మాజీ ఉప సర్పంచ్ పద్మ వెంకటేష్, రాజేందర్, బసంపల్లి పోచ గౌడ్, ఫుల్ సింగ్,బిక్య, తేజ, జగన్, లచ్చిరాం, తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ బియ్యం పట్టివేత

## కుల్కచర్ల ఎస్సై.రమేష్ కుమార్.



కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కులకచర్ల ఉమ్మడి మండలం చౌడాపూర్ లో సోమవారం 19.05.2025 నాడు పోలీసులు రైడ్ చేయగా చించేట్టి చెంద్రశేఖర్ తన గోదాంలో అక్రమంగా నిల్వచేసిన రేషన్ బియ్యంను కులకచర్ల పోలీసులు పట్టుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సై.రమేష్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వానికి విరుద్ధంగా రేషన్ బియ్యం కొనుగోలు చేసి నిల్వ ఉంచి తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ విషయంలో ఎలాంటి వారైనా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బియ్యం ఉన్న ఉన్న వ్యక్తిని విచారించగా ఆ వ్యక్తి పేరు చించేట్టి చెంద్రశేఖర్ అని తెలపడం జరిగింది. వెంటనే రేషన్ బియ్యాన్ని పోలీస్ స్టేషన్ కి తరలించి,సివిల్ సప్లై వారికీ అప్పగించడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా ఆ వ్యక్తిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.



# నేడే టెంకాయ పూజ సామాగ్రికి వేలం పాట.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,మే 19: మెదక్ జిల్లా. శివంపేట మండలం, చిన్న గొట్టిముక్కుల గ్రామ సమీపంలోని గల ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా వెలుగొందుతున్న చాకరిమెట్ల శ్రీ సహకార ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద కొబ్బరికాయలు, పూజా సామాగ్రి విక్రయానికి సంబంధించిన వేలం పాట ను మంగళవారం ఉదయం 11 గంటలకు వేలం పాట నిర్వహిస్తున్నట్లు కాలేజీ చైర్మన్ ఆంజనేయ శర్మ, ఈవో సార శ్రీనివాస్ తెలిపారు. ఈనెల 23 నుండి 2026 మే 22 వరకు కాలపరిమితి ఉంటుందన్నారు. వేలంపాటలో పాల్గొనదలచిన వారు ధారావత్తు లక్ష రూపాయలు చెల్లించి వేలం పాటలో పాల్గొనాలని తెలిపారు.

# పదోన్నతి ద్వారా పోలీసులకు గుర్తింపు తో పాటు విధులపట్ల ఉత్సాహం


## హెడ్ కానిస్టేబుల్ నుండీ ఎ.ఎస్.ఐ గా పదోన్నతి పొందిన అధికారికి అభినందన.



జోగులాంబ గద్వాల్ జిల్లా ప్రతినిధి/ప్రజా గొంతుకజోగుళాంబ గద్వాల్ జిల్లా మల్దకల్ పోలీస్ స్టేషన్ లో పనిచేస్తు హెడ్ కానిస్టేబుల్ నుండి ఎఎస్ఐ గా పదోన్నతి పొందిన డి .దేవయ్య ను జిల్లా ఎస్పీ శ్రీ టి శ్రీనివాస రావు ఐపీఎస్ గారు వారి కార్యాలయంలో అభినందించి వారి ర్యాంక్ పదోన్నతి చిహ్నంను అలకరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ పదోన్నతులతోనే పోలీసులకు గుర్తింపు తో పాటు, వీధుల పట్ల మరింత ఉత్సాహం వస్తుందని అన్నారు. ఎలాంటి రిమార్క్ లేకుండా మిగిలిన సర్వీసును పూర్తి చేసి విధుల్లో మంచి పనితీరు కనబరిచి మరిన్ని పదోన్నతులు పొందాలని ఎస్పీ గారు ఆకాంక్షించారు. పోలీసు శాఖలో పదోన్నతి ద్వారా స్థాయితో పాటు బాధ్యత పెరుగుతుందని, పెరిగిన బాధ్యతను క్రమశిక్షణాయుతంగా నిర్వహిస్తూ ప్రజలలో పోలీస్ శాఖ పట్ల మరింత నమ్మకాన్ని, గౌరవాన్ని పెంచే విధంగా కృషి చెయ్యాలని అన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లకు నిధులు విడుదల

# పేదల ఇంటి కల సాకారం





కేశంపేట/మే 19/ప్రజా గొంతుకతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం కేశంపేట మండలం పొమాల్‌పల్లి గ్రామంలో వేగంగా అమలవుతోంది. ఇందులో భాగంగా పైలట్ ప్రాజెక్టుగా చేపట్టిన పథకంలో 20 మంది లబ్ధిదారులకు మొదటి విడతగా ఒక్కొక్కరికి రూ.1 లక్ష చొప్పున నిధులు వారి ఖాతాల్లోకి జమ చేశారు. ఇళ్ల నిర్మాణాలు శరవేగంగా కొనసాగుతుండగా, పునాది దశ పూర్తయిన లబ్ధిదారులకు ఈ నిధులు అందడం గ్రామస్థుల్లో ఉత్సాహాన్ని నింపింది. గ్రామ పంచాయతీ కార్యదర్శి, ఇంజనీరింగ్ శాఖ అధికారులు ప్రతి దశను పరిశీలిస్తూ ఫోటోలు తీసి ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారు. అర్హులైన వారి బ్యాంకు ఖాతా వివరాలను అధికారులకు పంపిన వెంటనే నిధులు విడుదల చేస్తున్నారు. ఈ సందర్భంగా తాజా మాజీ డిప్యూటీ సర్పంచ్ మరియు కేశంపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అనుమగల్ల రమేష్ మాట్లాడుతూ "పేద ప్రజలకు సొంతింటి కలను నిజం చేస్తూ ఈ పథకాన్ని అమలు చేస్తున్న ముఖ్యమంత్రి మరియు షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాం. అలాగే ఈ పథకాన్ని విజయవంతం చేయడంలో కీలకపాత్ర పోషిస్తున్న ఇందిరమ్మ కమిటీ సభ్యులకు, అధికారులకు గ్రామస్థుల తరపున మనఃపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాం" అని పేర్కొన్నారు. గ్రామస్థులు సమూహంగా పాల్గొన్న ఈ కార్యక్రమం విజయవంతంగా కొనసాగింది. ఈ పథకం ద్వారా పేదల జీవితాల్లో వెలుగు నింపే పని జరుగుతుందన్న విశ్వాసం వ్యక్తమవుతోంది.



# కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో పేదోడి సొంత ఇంటి కల నెరవేరతున్న వేళ

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం బాచుపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో నిర్వహించిన అవగాహన సమావేశంలో రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి ఇందిరమ్మ కమిటీ సభ్యులతో కలసి పాల్గొని కప్పాటి పాండురంగారెడ్డి మాట్లాడుతూ.. గత 10 సంవత్సరాల నుండి మహేశ్వరం నియోజకవర్గ పేదలు సొంత ఇంటి కల కలగానే మిగిలిపోయింది. గత ప్రభుత్వ పాలకుల అసమర్థ పాలన వల్ల మహేశ్వరం నియోజకవర్గానికి తీరని అన్యాయం జరిగిందని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం లళ కందుకూరు మండలం లో మచ్చుక కైనా ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కూడా నిర్మించలేదు. ఇంతకంటే బిఆర్ఎస్ అసమర్థత ఏముంటుంది అని అన్నారు. మిగులు ఆదాయం వున్న తెలంగాణ రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాలా తీయించి అప్పుల రాష్ట్రంగా మార్చినా కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 15 నెలల వ్యవధిలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సహకారంతో మాజీ శాసన సభ్యులు, నియోజకవర్గ ఇంచార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి కృషితో నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యాయని అన్నారు. కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి సహకారంతో పేదోళ్ళ సొంత ఇంటి కల నెరవేరుతున్న వేళ ఇందిరమ్మ ఇండ్లలబ్ధిదారులతో ఇళ్ళ నిర్మాణపై అవగాహన కల్పించి పేదల ఇంటి కలను సాకారం చేసే దిశగా ముందడుగు వేశాం అన్నారు. ఈ సమావేశంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు చెవులపల్లి కృష్ణ, మలగల విజయ్, కొంతం యుగెందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ యాలల శ్రీనివాస్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు కె. వెంకటేష్, నవీన్ గౌడ్, కుమార్,రాజశేఖర్ ఇందిరమ్మ ఇల్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారుధన్యవాదములతో...తమ విశ్వసనీయ కప్పాటి పాండురంగారెడ్డి రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్




# ఆలయ పునఃప్రతిష్ఠ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

ప్రజాగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని కందుకూరు మండలానికి చెందిన పులిమామిడి గ్రామంలో నూతనంగా నిర్మితమైన శ్రీ శ్రీ బొడ్రాయి రేణుక ఎల్లమ్మ దేవి, శివ పరివారం, రామ పరివారం, ఆంజనేయస్వామి, నవగ్రహాలు, జీవ, ధ్వజస్తంభం, దీప స్తంభాల పునఃప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ మహోత్సవంలో బిమాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిబి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆమె ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి, గ్రామ ప్రజలకు అభినందనలు తెలియజేశారు దేవతల ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు మరియు గ్రామస్తులు భారీగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు, భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొని వేడుకను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

# ములకలపల్లి నూతన తహసిల్దార్ గా భూక్య గన్యా



ప్రజా గొంతుక మే 19 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధిభద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 13 మంది తాసిల్దార్ లు బదిలీ కావడం జరిగింది. బదిలీలో భాగంగా దమ్మపేట తాసిల్దారుగా భగవాన్ రెడ్డి,ములకలపల్లి తాసిల్దార్ గా గన్యా నాయక్ లు మడలలో నూతన తహసిల్దార్ లు గా విధులు స్వీకరించడం జరిగింది.



## పలు శుభకార్యాలలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మెచ్చా

ప్రజా గొంతుక మే 19 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధిఅశ్వారావుపేట నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు,బిఆర్ఎస్ నాయకురాలు వగ్గెల పూజ,అశ్వారావుపేట మండలలో పేరాయి గూడెం లో నార్లపాటి అశోక్ సరిత వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులన ఆశీర్వదించడం జరిగింది.అనంతరం జుజ్జారపు వెంకటేశ్వరరావు గృహప్రవేశ వేడుకలో పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ చిట్టూరి ఫనీంద్ర, సీనియర్ నాయకులు మందపాటి మోహన్ రెడ్డి,జుజ్జారపు శ్రీరామ మూర్తి,కలపాల బాబురావు,నార్లపాటి చిన్నబ్బాయి,జుజ్జరపు రాంబాబు,చిప్పనపల్లి శ్రీను,గంధం ఆనంద్,మహ్మద్ అమీర్ మరియు తగరం సాయి తదితరులు పాల్గొన్నారు.

## వరి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన ఇన్చార్జి తసిల్దార్ మాధవి



గండీడ్ మే 19 ప్రజా గొంతుక న్యూస్మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను డిప్యూటీ తహసిల్దార్ మాధవి పరిశీలన చేసి, తగు సూచనలు ఇవ్వటం జరిగింది. మరియు వెన్నచెడు, రంగారెడ్డిపల్లి గండీడ్ గ్రామాలకు లారీలు పంపాలని డి.ఎం.సి.ఎస్ గారికి మరియు కాంట్రాక్టర్లకు సమాచారం ఇవ్వటం జరిగింది. కార్యక్రమంలో. ఆర్ఐ యాసిన్, జూనియర్ అసిస్టెంట్ రామచంద్రయ్య,రుక్మిణి,తహసిల్దార్ కార్యాలయం సిబ్బంది మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు



## రామాలయం ప్రతిష్ట,బొడ్రాయి కార్యక్రమానికి టిఎన్ఆర్ ట్రస్ట్ లక్ష రూపాయలు విరాళం

ప్రజా గొంతుక మే 19 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధిములకలపల్లి మండలం పరిధిలో నర్సాపురం గ్రామంలో కోదండ రామాలయ ప్రతిష్ట,బొడ్రాయి,ముత్యాలమ్మ ప్రతిష్ట ఈ నెల 29 నుడి 31 తారీకు వరకు జరిగే కార్యక్రమానికి.తాండ్ర నారాయణరావు ట్రస్ట్ ద్వారా లక్ష రూపాయలు విరాళం అందించడం జరిగింది.లక్ష రూపాయల చెక్కును ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు.విరాళం అందజేసిన వారిలో ట్రస్ట్ సభ్యులు నరటి ప్రసాద్,కోడుమూరు పుల్లారావు,డాక్టర్ గోపి,తాండ్ర బుచ్చిబాబు,ఇనుగంటి రాము,గోపాల్,పువ్వాలా లలితారావు పాల్గొన్నారు,ఈ సందర్భంగా గ్రామస్తులు టిఎన్ఆర్ ట్రస్ట్ వారికి మరియు ట్రస్ట్ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.కార్యక్రమంలో రామ భక్తి కమిటీ సభ్యులు ఎర్ర గొర్ల రామారావు,బజ్జురి కృష్ణ,గుంట్రూ సాయిరాం,మరీదు నాగు, బజ్జురి ఈశ్వర్ మరియు పామర్తి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## ఆడపడుచు వివాహానికి పుస్తె మెట్టెలు అందజేసిన ప్రేమ్ కుమార్ గౌడ్

బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కానం ప్రేమ్ కుమార్ గౌడ్

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా కేశంపేట్ మండలం కొండారెడ్డిపల్లి గ్రామానికి చెందిన వడ్ల లలిత ఆచారి మనవరాలి పెళ్లికి బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కానం కుమార్ గౌడ్ పుస్తే మెట్టెలు అందజేయడం జరిగింది.. గ్రామంలో ఆడపడుచులకి ఎలాంటి కష్టం వచ్చినా నన్ను సంప్రదించవలసిందిగా.. ప్రేమ్ కుమార్ గౌడ్ తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో రవీందర్ గౌడ్, భారతమ్మ, ఉదయ్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, శ్రీశైలం యాదవ్, రఘు తదితరులు పాల్గొన్నారు

# అడవిబిడ్డలకు పోడు హక్కులు కల్పించాం



ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)తెలంగాణ రాష్ట్రంలో పోడు భూములు అంటే కొండలు, గుట్టలే అనుకుంటాం... కానీ సాగు భూములుగా మార్చి సౌర కాంతులు వెదజల్లేలా సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు.2.30 లక్షల మంది ఎస్టీ రైతులకు 6 లక్షల ఎకరాలకు పోడుపట్టాలు పంపిణీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది.రూ. 12.600 కోట్లతో సౌర విద్యుత్తు, సాగునీరు 5ఏళ్లలో అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది.సౌర యూనిట్స్, బోర్ వెల్ యూజర్స్ గ్రూపుతో డ్రిప్ ఇరిగేషన్, ఉద్యానవన పంటలు, భూగర్భ సర్వే, బోరుబావుల తవ్వకం, విత్తనాలు, మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం ద్వారా భూ అభివృద్ధి పనులతో గిరిజనుల జీవితాల్లో వెలుగులు నింపాలని గిరిజన సంక్షేమ శాఖ చూస్తోందని లక్ష్మారెడ్డి అన్నారు.ఈనెల 25 వరకు మండలాల వారీగా అర్హులైన ఎస్టీలను గుర్తించి జూన్ 25 నుంచి వచ్చే ఏడాది మార్చి 31 వరకు భూముల అభివృద్ధి, బోర్లు, సోలార్ పంపు సెట్స్ ఏర్పాటు చేసేందుకు తెలంగాణ సర్కార్ ప్రణాళికలు సిద్ధం చేసిందని కిచ్చెన్న తెలిపారు.ఈరోజు నాగర్ కర్నూలు జిల్లా అమ్రాబాద్ మండలం మాచారంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిర సౌర గరి జల వికాస పథకం ప్రారంభించడం మరోసారి ఇందిరమ్మ రాజ్యంలోనే సాధ్యమైందన్నారు కేఎల్ఆర్.ఇదీ కాంగ్రెస్ ప్రజాపాలనలోనే సాధ్యం

# భూమిలో కరిగిపోయే సంచులను ప్రోత్సహించాలి



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ పర్యావరణాన్ని రక్షించేందుకు రమణి ఇండస్ట్రీస్ లో ఉత్పత్తి చేస్తున్న భూమిలో కరిగిపోయే సంచుల తయారీ ప్రశంసనీయమని బ్రిటిష్ డిప్యూటీ హై కమిషనర్ గారేత్ విన్ ఓవెన్ అన్నారు.ఒకసారి వాడి పడవేసే ప్లాస్టిక్ కు ప్రత్యామ్నాయంగా మట్టిలో కరిగిపోయే సంచులను ప్రోత్సహించాల్సిన బాధ్యత అందరి పైన ఉందని తెలిపారు.యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం హరిత పారిశ్రామిక పార్కులోని రమణి బయో కాంపోస్టికా పరిశ్రమను ఆయన సోమవారం సందర్శించారు.డిఆర్డిఓ శాస్త్రవేత్తలు అందించిన సాంకేతిక సహకారంతో రమణి,డాక్టర్ ప్రసాదులు నెలకొల్పిన రమణి ఇండస్ట్రీస్ లో బయో డి గ్రేడబుల్ సంచులను తయారు చేసే ప్రక్రియను ఆయన పరిశీలించారు.మొక్కజొన్న పొట్టుతో తయారయ్యే గ్రాన్యూల్స్ ను ఉపయోగించి వివిధ రకాల క్యారీ బ్యాగులను,రైతులు ఉపయోగించే మల్చింగ్ షీట్లను తయారు చేసే యంత్రాలను,వాటి నుంచి తయారుచేసిన సంచులను,ఆ సంచులపై సంస్థల పేర్లను ముద్రించే పద్ధతిని ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. వ్యాపారం కోసం కాకుండా సమాజానికి పర్యావరణానికి తమ వంతుగా కృషి చేయాలని సంకల్పంతో ఈ పరిశ్రమను స్థాపించామని రమణి డాక్టర్ ప్రసాదులు బ్రిటిష్ డిప్యూటీ హై కమిషనర్ కు వివరించారు. ఈ సంచులను ఉపయోగించి భూమిలో ఎక్కడ పడవేసిన 90 రోజులలో అవి మట్టిలో భూమికి ఎరువుగా ఉపయోగపడతాయని వివరించారు. ఈ పరిశ్రమ ఏర్పాటుతో తాము స్వయం ఉపాధి పొందడంతో పాటు ఈ ప్రాంతంలోని కొంతమందికి పని కల్పించగలుగుతున్నామని బ్రిటిష్ డిప్యూటీ హై కమిషనర్ కు వివరించారు. బయో డిగ్రేడబుల్ ఉత్పత్తులను ప్రోత్సహించి తమకు సహకారం అందించాలని కోరారుపర్యావరణ రక్షణ అందరి బాధ్యత బి బ్రిటిష్ డిప్యూటీ హై కమిషనర్ గారేత్ విన్ ఓవెన్ రమణి ఇండస్ట్రీస్ లో తయారవుతున్న బయో డీ గ్రేడబుల్ సంచులను ప్రోత్సహించాల్సిన,ఎగుమతి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు.సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను విరివిగా వాడుకుని పడవేస్తే అవి భూమిలో కరగడానికి వందల సంవత్సరాలు పడుతుందని పర్యావరణానికి ఎంతో నష్టం జరుగుతుందని వివరించారు. వాటికి ప్రత్యామ్నాయంగా కొన్ని రోజుల్లోనే భూమిలో కరిగిపోయే ఇలాంటి బయో డి గ్రేడబుల్ బ్యాగులు ఉత్పత్తి, వినియోగం జరగాలన్నారు. సామాజిక సేవా దృక్పథంతో బయోడిగ్రేడబుల్ బ్యాగుల తయారీ పరిశ్రమను నెలకొల్పిన రమణి డాక్టర్ ప్రసాద్ లను ఆయన అభినందించారు. వీటి మార్కెటింగ్ కు ఎగుమతులకు తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. టిఫ్ కార్యాలయానికి వెళ్లి హరిత పారిశ్రామిక పార్కు విశేషాలను తెలుసుకున్నారు.టిఫ్ మేనేజర్ శ్రీకాంత్ హరిత పారిశ్రామిక పార్కుప్రగతిని వివరించారు.

# భారతీయ హస్తకళలు అద్భుతం



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ భారతీయ హస్తకళలు అద్భుతమైనవని బ్రిటీష్ డిప్యూటీ హై కమిషనర్ గానేత్ విన్ ఓవెన్ ప్రశంసించారు. చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం టెక్స్ టైల్ పార్కులోని మిని క్రాఫ్ట్స్ హస్తకళల కేంద్రాన్ని ఆయన సోమవారం సందర్శించారు. అక్కడ గిరిజన కళతో తయారుచేసిన అలంకరణ వస్తువులను పరిశీలించారు. ప్రాచీనమైన బాతిక్ పద్ధతిలో వస్త్రాలకు మైనాన్ని పూసి వివిధ రకాల ఆకృతులతో రంగులు అది ఫ్యాషన్ వస్త్రాలు తయారుచేసి పద్ధతిని తిలకించారు. భారతీయులు పూర్వకాలం నాటి పద్ధతిలో పత్తితో నేసిన నూలుపై టై అండ్ డై, స్క్రీన్, బ్లాక్ ప్రింటింగ్ చేసి చీరలు, డ్రెస్ మెటీరియల్ తయారు చేస్తున్న హస్త కళాకారుల పనితనాన్ని పరిశీలించారు. తాను స్వయంగా బ్లాక్ ను చేత పట్టుకొని రంగులో ముంచి వస్త్రంపై ప్రింటింగ్ చేసి భారతీయ హస్తకళలపై తన అభిమానాన్ని చాటుకున్నారు. హస్త కళాకారులను, ప్రాచీన హస్తకళలకు గుర్తింపు తెచ్చేందుకు కృషి చేస్తున్న కృష్ణమూర్తి, పుష్పలత లను ఆయన అభినందించారు. భారతీయ హస్తకళల గురించి తనకు పరిచయం చేసినందుకు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మిమి క్రాఫ్ట్స్ నిర్వాహకుడు,ఫ్యాషన్ డిజైనర్ కే.కృష్ణమూర్తి మాట్లాడుతూ,భారతీయ హస్త కళలు ఎంతో ప్రాచీనమైనవని, విశ్వవ్యాప్తంగా గుర్తింపు పొందాయని తెలిపారు. యాంత్రికరణ, పారిశ్రామికీకరణ పెరిగినా కూడా ఈ భారతీయ హస్త కలలకు గౌరవం పెంచేందుకు, ఇవి అంతరించిపోకుండా కాపాడేందుకు ప్రాచీనతకు, ఆధునికతను జోడించి తన వంతు కృషి చేస్తున్నట్టు చెప్పారు.మిమీ క్రాఫ్ట్స్ నిర్వాహకురాలు పుష్పలత బ్రిటిష్ డిప్యూటీ హై కమిషనర్ను హస్తకళ శాలువాతో సన్మానించారు.

## అంజన్న ను దర్శించుకున్న మాజీ ఎంపీ, ఎమ్మెల్యే




ప్రజా గొంతుక /మల్యాల మల్యాల మండలం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారిని సోమవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన కరీంనగర్ మాజీ పార్లమెంట్ సభ్యులు వినోద్ కుమార్, చొప్పదండి మాజీ శాసనసభ్యులు రవి శంకర్, జగిత్యాల జిల్లా మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత- సురేష్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా జెడ్పీ చైర్ పర్సన్ తుల ఉమా ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం అర్చకులు వారికి స్వామివారికి శ్రీ స్వామి వారి శేష వస్త్రంచే వేద పండితులు ప్రధాన అర్చకులు ఆశీర్వాదం ఇచ్చి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందించారు.ఈ కార్యక్రమం లో మల్యాల మండల అధ్యక్షులు జనగాం శ్రీనివాస్, మాజీ జడ్పీటీసీ కొండపల్కల రామ్మోహన్ రావు,ముత్యంపేట, కొండగట్టు మాజీ సర్పంచ్ బద్దం తిరుపతి రెడ్డి, అయిల్నేని సాగర్ రావు, కొంక నర్సయ్య,మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద హనుమాన్ జయంతి ఉత్సవాలకు సిద్దమైన కొండగట్టు



ప్రజా గొంతుక/మల్యాల ప్రముఖ పుణ్యక్షేత్రలలో ఒక్కటైన మల్యాల మండలం ముత్యంపేట -కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి వారిని సోమవారం భక్తుల రాకతో ఆలయం లో సందడి నెలకొంది.ఈ నెల 20 వ తేది



నుండి 23 వరకు పెద్ద హనుమాన్ జయంతి జరగనున్న నేపథ్యంలో అధికారులు భక్తులకు ఎలాంటి అసౌకర్యం తలెత్త కుండా ప్రణాళిక ప్రకారం చలువ పందిళ్లు,త్రాగునీరు, క్యూలైన్లో, కోనేరు,సులబ్ కాంప్లెక్స్ లు, మాల విరమణకు ప్రత్యేక మండపము, కల్యాణ కట్ట అన్ని ఏర్పాట్లు చేసినట్లు అధికారులు తెలిపార.జయంతి సమీపిస్తున్న తరుణంలో దీక్షాపరులు కొండ చేరుకొని స్వామి వారిని దర్శనం చేసుకొని మాల విరమణ చేస్తున్నారు. దీంతో దీక్ష పరులు, భక్తులతో కొండ కిటకిట లాడుతోంది. సాధారణ రోజులలో స్వామివారికి ప్రీతికరమైన రోజులు మంగళ,శని వారాల్లో భక్తుల తాకిడి ఎక్కువగా ఉంటుంది.ప్రతి యేటా జయంతి కి ముందు అధిక సంఖ్యలో భక్తులు, దీక్ష పరులు దర్శించుకుని స్వామివారికి అభిషేకాలు,మొక్కులు చెల్లించుకుంటారు.




## 2 లక్షల 50వేలు రూపాయలు ఎల్ ఓ సి లెటర్ ను అందజేసిన ఎమ్మెల్యే

జోగులాంబ గద్వాల్ జిల్లా ప్రతినిధి/ప్రజాగొంతుక గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు మల్దకల్ మండల పరిధిలోని బిజ్వారం గ్రామానికి చెందిన రంగోబాయ్ బొజ్జన్న తండ్రి లింగన్నకు మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు అయిన 2 లక్షల 50వేలు రూపాయలు ఎల్ ఓ సి లెటర్ ను గద్వాల ఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి గారి చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాజారెడ్డి, మాజీ జడ్పిటిసి ప్రభాకర్ రెడ్డి, నాయకులు వెంకటేశ్వర్ రెడ్డి, భరత్ రెడ్డి, వెంకటన్న గోపాల్ రెడ్డి, తూం కృష్ణ రెడ్డి, నాయకి మధు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## నూతన ధ్వజస్తం ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న గోపాల్ రెడ్డి.

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు. మండలంలోని సుల్తాపురం గ్రామంలో శ్రీ సీతారామచంద్ర స్వామి నూతన ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం తీర్థప్రసాదాలు సేకరించారు దేవాలయం కమిటీ ఆధ్వర్యంలో గోపాల్ రెడ్డి ని శాలువాతో సత్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఆధ్యాత్మికతను పెంచుకొని భక్తి భావంతో మెలగాలన్నారు

## కేంద్రాలలో కొనుగోలు వేగవంతం చేయాలి



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ పిఎసిఎస్ చౌటుప్పల్ పిపిసి సెంటర్లు నేలపట్ల మరియు ఎ ఎమ్ సి చౌటుప్పల సెంటర్లను యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ వి.హనుమంతరావు సందర్శించారు. ఈ యొక్క కొనుగోలు కేంద్రాలలో కొనుగోలు వేగవంతం చేయాలని తెలిపారు. సంఘ అధ్యక్షులు చింతల దామోదర్ రెడ్డి కొనుగోలు కేంద్రాలలో ఉన్న పలు సమస్యలు జిల్లా కలెక్టర్ కు తెలియజేశారు. ముఖ్యంగా రవాణా సమస్య ఎక్కువగా ఉన్నదని రైస్ మిల్లుల దగ్గర దిగుమతి రెండు నుంచి మూడు రోజులు పడుచున్నదని తెలిపారు. దానికి జిల్లా కలెక్టర్ డిఎస్ఓ కు ఫోన్ ద్వారా రైస్ మిల్లర్ల దగ్గర దిగుమతి గురించి అడిగారు. దానికి డిఎస్ఓ మిల్లర్ పూసల గోదాం తీసుకున్నారు. 50 మంది అమాలీలు కూడా ఉన్నారు. రేపటి నుండి దిగుమతి త్వరగా జరుగుతుదని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో ఆర్డీఓ శేఖర్ రెడ్డి, ఎంఆర్ఓ హరికృష్ణ, ఏఈఓ శంకరయ్య, గిర్కంటి నిరంజన్ గౌడ్, ఢిల్లీ మాధవరెడ్డి, చిన్నం బాలరాజు, సంఘ సెక్రటరీ వై.రమేష్ రైతులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపన్యాసకుడి అవార్డు పొందిన బుర్రి రామాంజనేయులు




ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట మే 19 :హనుమకొండ జిల్లా శాయంపేట మండలం పత్తిపాక గ్రామానికి చెందిన బుర్రి రామాంజనేయులు ఏకశిలా ఇంటర్నేషనల్ స్కూల్ లో గత 14 సంవత్సరాలుగా టీచర్ గా వైస్ ప్రిన్సిపల్ గా చేస్తూ ప్రతిభావంతమైన బెస్ట్ స్పీకర్ అవార్డ్ ఇంటర్నేషనల్ స్కూల్ ఫౌండర్ గంపా నాగేశ్వరరావు చేతుల మీదుగా ఉత్తమ మోటివేషనల్ స్పీకర్ అవార్డు అందుకున్నారు ఈ సందర్భంగా రామాంజనేయులు మాట్లాడుతూ నా జీవిత ప్రయాణంలో టీచర్,వైస్ ప్రిన్సిపాల్ గా మరియు బెస్ట్ స్పీకర్ గా ఒక గొప్ప మైలురాయిగా నిలిచింది ఇది కేవలం ప్రారంభం మాత్రమే అని నమ్ముతున్నాను నాకు సహకరించిన ఏకశిలా ఇంటర్నేషనల్ యాజమాన్యానికి, ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ స్కూల్ ఫౌండర్ నూనె సుదర్శన్ కు తోటి అధ్యాపకులకు అందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు.

## భారత సైనికుల త్యాగాలకు నివాళిగా, దేశ ఐక్యతకు చాటుగా

### నేడు రంగారెడ్డి జిల్లా బీజేపీ ఆధ్వర్యంలో శంషాబాద్ లో ఘనంగా “తిరంగా యాత్ర”



రంగారెడ్డి జిల్లా, మే 19(ప్రజా గొంతుక)భారత సైనికుల త్యాగాలు, దేశ భద్రతకు ఇచ్చిన బలివిధుల్ని గుర్తు చేసుకుని, దేశ ఐక్యతను ప్రతిబింబించేలా రంగారెడ్డి జిల్లా బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా తిరంగా యాత్ర నిర్వహించనున్నట్లు పార్టీ నేతలు ప్రకటించారు. ఈ తిరంగా యాత్ర మే 20 వ తేదీ సాయంత్రం 4:30 గంటలకు శంషాబాద్ అంబేద్కర్ విగ్రహం నుండి ప్రారంభం కానుంది. ఈ కార్యక్రమం లో ప్రాంతీయ ప్రజలు, యువత, మహిళలు, పలు సామాజిక, ధార్మిక సంస్థలు మరియు పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొననున్నారని బీజేపీ నేతలు తెలిపారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు రాజ్ భూపాల్ గౌడ్ మాట్లాడుతూ, “భారత సైనికుల త్యాగాలకు దేశ ప్రజలందరూ కృతజ్ఞత వ్యక్తం చేయాలి. ఈ తిరంగా యాత్ర దేశ ఐక్యతకు మంచి సందేశం ఇస్తుంది. యువతలో దేశభక్తి భావం పెంపొందించడంలో ఇది ఒక గొప్ప అవకాశమే. అందరూ ముందుకు రావాలి” అని హితబోధించారు. బీజేపీ రాష్ట్ర నాయకుడు డాక్టర్ ప్రేమ్ రాజ్ మాట్లాడుతూ, “సైనికుల సాహసాలను గుర్తు చేసుకుని, వారి త్యాగాలకు గౌరవం తెలియజేయడం మన బాధ్యత. ఈ తిరంగా యాత్ర ద్వారా దేశభక్తి ఆవేశం మరింత పెరిగే అవకాశం” అని అన్నారు. జిల్లా ఉపాధ్యక్షుడు నందకిషోర్ గుప్తా, “ప్రతి ఒక్కరినీ దేశ సేవకు ప్రేరేపించే ఈ కార్యక్రమం కీలకం. దేశం కోసం ప్రాణాలు అర్పించిన సైనికులను మరువకూడదు” అన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గ నాయకుడు తోకల శ్రీనివాస్ రెడ్డి, “ప్రజల్లో సామూహిక దేశభక్తిని పెంచే కార్యక్రమం ఇది. యువత, మహిళలు భారీగా పాల్గొనాలి. జవాన్ల త్యాగాలను గుర్తిస్తూ మనం ఒక్కటై నిలవాలి” అన్నారు. ఈ యాత్ర ద్వారా భారత సైనికుల త్యాగాలు ప్రజల్లో మరింత గాఢంగా స్థిరపడాలని, దేశ భద్రతలో వారి పాత్రపై గర్వపడాలని బీజేపీ నేతలు పిలుపునిచ్చారు. దేశం కోసం పోరాడే జవాన్లకు మనం ఒక్క గొంతుగా నిలబడాలి. ఈ తిరంగా యాత్రలో ప్రతి పౌరుడు భాగస్వామ్యం కావాలి %–% బీజేపీ నాయకులు.






## ఇందిరమ్మ ఇండ్లను పర్యవేక్షించిన వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి

ప్రజా గొంతుక న్యూస్ దుగ్గొండి గ్రామంలోని ఇందిరమ్మ ఇండ్లను సందర్శించి లబ్ధిదారులతో ఇండ్ల వివరాల అడిగి తెలుసుకున్నారు ఇండ్లు త్వరగా పూర్తి చేసుకోవాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో జెసి సంధ్యారాణి ఆర్డిఓ ఉమారాణి ఎమ్మార్వో రవిచంద్ర రెడ్డి ఎంపీడీవో అరుంధతి డిఈ ఏఈ గారుఆర్ఏఐ రాంబాబుగారు ఎంపీఓ శ్రీధర్ గ్రామ కార్యదర్శి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఒలిగే నర్సింగరావు యూత్ కాంగ్రెస్ నాయకులు గడ్డం రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు



## నేడు విద్యుత్ అంతరాయం.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,మే 19: మెదక్ జిల్లా శివంపేట మండల పరిధిలోని గోమారం సబ్స్టేషన్ పరిధిలోని గ్రామాలకు నవాపేట లచ్చిరెడ్డి గూడెం పెద్ద గొట్టిముక్కల గ్రామాలకు విద్యుత్ సరఫరా ఉదయం 8 నుండి 11 గంటల వరకు నిలిపి వెయ్యబడుతుందని విద్యుత్ శాఖ ఏఈ సాయికుమార్ తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించగలరని కోరడం జరిగింది.

## జాన్ జాలి జీవితం మానవాళికి ఆదర్శం.

### వడ దెబ్బకు గుర్రై మృతి చెందటం బాధాకరం




ప్రజా గొంతుక న్యూస్. తిరుమలాయపాలెం :-మండల పరిధి హస్నాబాద్ లో గ్రామపంచాయతీ కార్మికుడు జాన్ జాలి ( 58)వడ దెబ్బకు గుర్రై మృతి చెందటం ఎంతో బాధకరం అని. తిరుమలాయపాలెం ఎంపీడీవో.. సిలార్ సాహెబ్ అన్నారు.. శనివారం ఖమ్మం ప్రభుత్వ వైద్య శాల శవాల గది లొ ఆయన మృత దేహాన్ని సందర్శించి ఘనంగా నివాళి అర్పించారు. ప్రతి రోజు తప్పకుండ విధులలో పాల్గొని.. గ్రామాన్ని శుభ్రం చేయడంలొ అయన పాత్ర కీలకం అన్నారు.. కష్ట పడి పని చేసి అందరికి ఆదర్శంగా నిలిచాడని తెలిపారు. ఆయన కుటుంబానికి ప్రగడ సానుభూ తెలిపాడుఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బొబ్బిలి భరత్ చంద్ర.. పంచాయతీ కార్య దర్శి. కె ప్రీతీ..కాంగ్రెస్ నాయకుడు మాగి గురవయ్య గ్రామ పెద్దలు. మాగి ఉప్పలయ్య..వెంకటేశ్వర్లు రవి..సురేష్..తదితరులు పాల్గొన్నారు,

## ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని రైతుల రాస్తారోకో.



శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,మే 19: మెదక్ జిల్లా. శివంపేట మండల కేంద్రంలోని సహకారం వ్యవసాయ బ్యాంకు వద్ద ప్రధాన రహదారిపై రైతులు ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని రాస్తారోకో నిర్వహించడం జరిగింది. ధాన్యాన్ని గత నెల రోజులపాటు కొనుగోలు చేయడం లేదని తక్కువ తరువుతో రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని సోమవారం పీఏసీఎస్ సీఈఓ ను రైతులు నిలదీశారు. అకాల వర్షానికి ధాన్యం తడిసి ఇబ్బంది పడుతున్నామని రైతులు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. మండలంలోని ఇతర గ్రామాలలోని హమాలీలు 40 రూపాయలు తీసుకుంటే ఇక్కడ మండల కేంద్రమైన శివంపేటలో 50 రూపాయలు హమాలీలు వసూలు చేస్తున్నారని అధికారుల నిర్లక్ష్యమే దీనికి కారణమని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ట్రాక్టర్లలో ధాన్యాన్ని రైస్ మిల్ లోకి తరలిస్తే కింటాలికి ఎనిమిది కిలోల తరుగును తీస్తున్నారని దీనిపై జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి వడ్లు కొనుగోలును వేగవంతం చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. అదేవిధంగా దొడ్డు వడ్లను కొనుగోలు చేయడం లేదన్నారు కొనుగోలు కేంద్ర వద్ద ట్రాక్టర్లతో పాటు కనీస సౌకర్యాలు లేక రైతన్నలు అవస్థలు పడుతున్నామని వాపోయారు. సంఘటన స్థలానికి చేరుకున్న స్థానిక ఎస్సై మధుకర్ రెడ్డి పోలీస్ సిబ్బందితో వచ్చి ఉన్నత అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించామని రైతులకు హామీ ఇవ్వడంతో రైతులు రాస్తారోకాను విరమింప చేయడం జరిగింది.





## పలు వివాహ శుభకార్యాలకు హాజరైనడా.కోట రాంబాబు

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర మండలం సిరిపురం గ్రామంలో పెయింటర్ కనకపూడి భాస్కర్ కుమార్తె వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎర్రుపాలెం మండలం బనిగండ్లపాడు గ్రామంలో నంద్రు సిద్ధార్థ వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పుల్లారెడ్డి అక్కిరెడ్డి కనకపూడి శ్రీను మేకల రమేష్ మీడియా మిత్రులు జి.వి కనకపూడి ప్రభాకర్ మాణిక్ తదితరులు పాల్గొన్నారు.

## జీఎస్ఎన్ బుక్ డిపో సేవలను సద్వినియోగం చేసుకోవాలి



ప్రజా గొంతుక న్యూస్,(మే19) సూర్యాపేట:అందుబాటు ధరల్లో అందరికి కావాల్సిన అన్ని రకాల పుస్తకాలను అందించేందుకు ఏర్పాటు చేసిన జీఎస్ఎన్ బుక్ డిపో సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మార్క్స్ మిల్లర్ పబ్లికేషన్స్ మేనేజింగ్ డైరెక్టర్ కె రవింద్రబాబు అన్నారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని అంజనాపురి కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన జీఎస్ఎన్ బుక్ డిపోను ఆయన ప్రారంభించి మాట్లాడారు. నిర్వాహకులు గద్దె సత్యనారాయణ మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజలకు కావాల్సిన పుస్తకాలు, స్టేషనరీ కోసం పట్టణంలో ఆరు కిలో మీటర్ల దూరం వెళ్ళాల్సి వస్తుందన్నారు. అందరికి చేరువలో అన్ని రకాల పుస్తకాలు, నోటు పుస్తకాలు, స్టేషనరీ వస్తువులను అందుబాటులో ఉంచేలా జీఎస్ఎన్ బుక్ డిపోను ప్రారంభించడం జరిగిందన్నారు. తమ వద్ద మార్కెట్ రేటు కంటే తక్కువ ధరలో అన్ని రకాల కంపెనీలకు చెందిన పుస్తకాలను అందించడం జరుగుతుందన్నారు. పట్టణ, పరిసర ప్రాంతాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని జీఎస్ఎన్ బుక్ డిపోను ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులతో పాటు ఆయా పాఠశాలల నిర్వాహకులు, ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




# టయోటా షోరూం ను ప్రారంభించిన జిల్లా ఎస్పీ

ప్రజా గొంతుక న్యూస్,(మే19) సూర్యాపేట: అన్ని వర్గాల వారికి అందుబాటులో ఉండే విధంగా టాయోట కార్ల కంపెనీ సేవలను అందించాలని జిల్లా ఎస్పీ కె, నరసింహ అన్నారు. జిల్లా కేంద్రంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన టయోటా కార్ల షోరూం ను సోమవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. అన్ని రకాల టయోటా కంపెనీ కార్లు మధ్యతరగతి ప్రజలకు సరసమైన ధరలకు అందుబాటులో ఉండే విధంగా వాయిదా పద్ధతిలో ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. తెలంగాణలో 11వ బ్రాంచిని ఏర్పాటు చేయడం హర్షణీయమని తెలిపారు. వాహన యజమానులు ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ రాజశేఖర్, ఎస్సై ఆంజనేయులు, జిల్లా కాంగ్రెస్ కార్యనిర్వహక అధ్యక్షుడు దామిడి రమేష్ రెడ్డి,టయోటా కంపెనీ సిబ్బంది, వివిధ ఫైనాన్స్ కంపెనీల ప్రతినిధులు,వాహన వినియోగదారులు తదితరులు పాల్గొన్నారు

## పిడుగుపాటుకు రెండుకాడెద్దులు మృతి.



గొంతుక ప్రతినిధి ఎద్దుల దేవేందర్ రెడ్డి జోగులాంబ గద్వాల జిల్లా. జోగులాంబగద్వాలజిల్లా మల్దకల్ మండలం మద్దెలబండ గ్రామంలో ఆదివారం సాయంత్రం ఉరుములు,మెరుపులతో కూడిన వర్షానికిరైతు సౌటిబావి.నరసింహులుకు చెందిన (రెండు) కాడెద్దులుమృతిచెందాయి.వీటివిలువఅందజా లక్షాఇరవైవేలుఉండొచ్చని రైతు తెలిపాడు. రైతు కుటుంబానికిజీవనదారమైన రెండు కాడెద్దులు మృతిచెందడంతో,రైతులబోదిబో మనిబోరున విలపించాడు.అట్టిరైతునువిపత్తులనష్టపరిహారంక్రిందప్రభుత్వపరంగా ఆదుకోవాలనికుటుంబీకులు,గ్రామస్తులుముక్తకంఠంతోకోరారు.



# కోళ్ల పడకల్ గ్రామంలో ఇల్లు పట్టాల పంపిణీ..

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం కోళ్ల పడకల గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక ఇందిరమ్మ ఇల్లు పథకం కింద కోళ్ల పడకల్ గ్రామానికి కేటాయించిన 17 ఇళ్లకి సంబంధించి పట్టా సర్టిఫికెట్లు తెలంగాణ రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ నందిగామ నరసింహ ఆధ్వర్యంలోపంపిణీ చేయబడ్డాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ శాఖ ప్రత్యేక అధికారి హాజరై లబ్ధిదారులకు పట్టాలు అందజేశారు.అనంతరం నందిగామ నరసింహ మాట్లాడుతూ:-ప్రజా పాలనలో సామాన్యులకు న్యాయం సాధ్యమవుతుందని ఈ రోజు మరోసారి రుజువైంది.గత ప్రభుత్వంలో ఏ పేదవాడికైనా తగిన న్యాయం జరగలేదు.ఉన్నవారు మాత్రమే ఇంకొక మెట్టు ఎక్కారు.కులాలు,మతాలు,పార్టీలకు అతీతంగాకేవలం ప్రజా సంక్షేమమే కీలకమని మా గ్రామ కాంగ్రెస్ పార్టీ కూడా మనస్ఫూర్తిగా విశ్వసిస్తుంది.గ్రామ ప్రజల సమక్షంలో నిజమైన న్యాయం జరుగుతుందని,ముందుగానే మీరు చూశారుబీమిగిలిన లబ్ధిదారులు సైతం త్వరలోనే తమ హక్కు పొందుతారని హామీ ఇస్తున్నాం.కార్యక్రమంలో ఇంద్రమ్మ కమిటీ సభ్యులు,నాగుల సత్యం,మాజీ సర్పంచ్ నందిగామ యాదయ్య మాజీ సర్పంచ్ నందిగామ యాదయ్య,నాగుల పాండు,సిహెచ్ ప్రవీణ్,నందిగామ కృష్ణ,సంఘం భాస్కర్ గౌడ్, కొమ్ము నరసింహ, అనంత రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు లబ్ధిదారులు మరియు గ్రామ ప్రజలు.ప్రభుత్వం సంక్షేమ పథకాలను అర్హుల వరకు నిరంతరం చేర్చేందుకు కృషి చేస్తున్నదని,త్వరలోనే మిగతా లబ్ధిదారులకూ పట్టాలు అందజేస్తామని అధికారులు తెలిపారు.

# మహేశ్వరం బిజెపి ఆధ్వర్యంలో..."తిరంగా యాత్ర"

### భారత సైనికుల త్యాగాలకు కృతజ్ఞతగా, తిరంగా యాత్ర

### రంగారెడ్డి జిల్లా ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కుండే కుమార్ ఆధ్వర్యంలో... శంషాబాద్ లో తిరంగా యాత్ర



ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా ఓ బి సి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కుండే కుమార్ మాట్లాడుతూ..... మహేశ్వరం నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున పార్టీలకు అతీతంగా రేపు శంషాబాద్ లో జరుగుతున్న తిరంగా యాత్రకు పెద్ద సంఖ్యలో... వచ్చి మన దేశ చరిత్ర చాటి చెప్పే విధంగా ఉండాలని పిలుపునిచ్చారు పాకిస్తాన్ మద్దతుతో కార్యకలాపాలు నిర్వహించే ఉగ్రవాద సంస్థలపై భారత త్రివిధ దళాలు నిర్వహించిన మెరుపుదాడి దేశ భద్రతకు తిరుగులేని సందేశం వేశారు. శత్రువు గుండెల్లోకి దూసుకెళ్లిన భారత సైనికులు ఉగ్ర స్థావరాలను శతంగా నాశనం చేశారు. ఈ విజయం కేంద్ర ప్రభుత్వం తీసుకున్న సంకల్పానికి పునాది అయ్యింది. దేశ రక్షణలో భారత సైనికుల పటిమపై దేశ ప్రజలు గర్వం వ్యక్తం చేస్తున్నారు.ఈ నేపథ్యంలో, రంగారెడ్డి జిల్లా బీజేపీ ఆధ్వర్యంలో మే 20 సోమవారం సాయంత్రం 4:30 గంటలకు శంషాబాద్ అంబేద్కర్ విగ్రహం వద్ద నుండి ప్రత్యేకంగా "తిరంగా యాత్ర" నిర్వహించనున్నట్లు బీజేపీ నాయకులు ప్రకటించారు.బీజేపీ జిల్లా ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కుండే కుమార్ అన్నారు"భారత సైనికుల త్యాగాలను గుర్తిస్తూ, దేశ ఐక్యతకు చాటుగా ఈ తిరంగా యాత్ర జరగనుంది. దేశ భద్రత కోసం ప్రాణాల బలి ఇచ్చిన సైనికుల పట్ల మనకున్న కృతజ్ఞతను ప్రజలంతా వ్యక్తం చేయాలి. యువతలో దేశభక్తిని పెంపొందించే సందర్భం ఇదే. అందరూ ముందుకి వచ్చి ఈ యాత్రలో భాగస్వామ్యమవ్వాలి."బీజేపీ జిల్లానాయకుడు కుండే కుమార్ మాట్లాడుతూ,"భారత సైనికుల సాహసాన్ని స్మరించుకొని, దేశ భద్రతకు తమ జీవితాలను అంకితం చేసిన వీరులకు గౌరవం తెలియజేయడం మన బాధ్యత. ఈ తిరంగా యాత్ర ద్వారా దేశభక్తి భావాన్ని మరింత బలపర్చాలి."రంగారెడ్డి జిల్లా ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కుండే కుమార్"ఈ యాత్ర ప్రతి ఒక్కరిని దేశ సేవకు ప్రేరేపించే గొప్ప కార్యక్రమం. దేశం కోసం త్యాగం ఇచ్చిన వీరులను వదిలేయకూడదు."రంగారెడ్డి జిల్లా ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కుండే కుమార్ అభిప్రాయం,"ప్రజల్లో సామూహిక దేశభక్తిని పెంచే ఈ యాత్రకు యువత, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొనాలి. జవాన్ల త్యాగాలను గుర్తిస్తూ మనం ఒక్కటై నిలవాలి."ఈ యాత్రలో ప్రతి వయస్సు ప్రజలు, యువత, మహిళలు దేశభక్తితో కూడి భారత సైనికుల పట్ల తమ సంఘీభావాన్ని వ్యక్తం చేయాలని పార్టీ నేతలు పిలుపునిచ్చారు."దేశం కోసం పోరాడే జవాన్లకు మనం ఒక్క శబ్దంగా, ఒక గొంతుగా నిలబడాలి. ప్రతి పౌరుడి బాధ్యతగా ఈ యాత్రను విజయవంతం చేద్దాం" %-% అని బీజేపీ నాయకులు సమాఖ్యగా కోరుతున్నారు.

# వెలిజర్ల గ్రామంలో బొడ్రాయి పండుగ అంగరంగ వైభవంగా ప్రారంభం



షాద్‌నగర్, మే 19(ప్రజా గొంతుక)ఫరూక్‌నగర్ మండలం వెలిజర్ల గ్రామంలో సోమవారం ప్రారంభమైన బొడ్రాయి పండుగ కార్యక్రమాల్లో మొదటి మ్యాతరి బోనం దళిత యువ నాయకుడు జాంగారి రవి చేతుల మీదుగా ఘనంగా సమర్పించబడింది. గ్రామానికి చెందిన జంగారి రామయ్య కుమారుడైన రవి, శీతలాదేవి ఆలయానికి తన ముక్కును చెల్లించుకుంటూ ఈ పుణ్య కార్యక్రమాన్ని నిర్వహించారు.ఓ దళిత బిడ్డగా బొడ్రాయికి తొలి బోనాన్ని సమర్పించడం గర్వకారణమని రవి భావోద్వేగంగా తెలిపారు. ఒళ్లంతా పసుపు పూసుకొని, మెడలో దండలు ధరించి, నెత్తిపై వేప మండలతో పాటు నిమ్మకాయల హారాన్ని అలంకరించి ఊరేగింపుగా బోనాన్ని సమర్పించారు. గ్రామంలో ఈ ఘట్టం సాంప్రదాయిక శబ్దాల మధ్య భక్తిశ్రద్ధలతో సాగింది.బొడ్రాయి పండుగ అనేది గ్రామ పుట్టుకను సూచించే పవిత్ర కార్యక్రమం. శీతలాదేవిని గ్రామ రక్షక దేవతగా పరిగణించి బొడ్రాయిలో అమ్మవారి యంత్రాన్ని ప్రతిష్ఠించటం, పూజలు నిర్వహించటం స్థానిక ఆచారం.ఈ పండుగను పురస్కరించుకొని గ్రామ శివాలయంలో పునర్నిర్మాణ కార్యక్రమాలు, ధ్వజస్తంభ ప్రతిష్ఠ లాంటి ఆధ్యాత్మిక ఘట్టాలు చేపట్టారు. ఈ కార్యక్రమాల్లో దేవాలయ పునర్నిర్మాణ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి, వైస్ చైర్మన్ దొడ్డి శ్రీనివాస్, గ్రామ పెద్దలు కటికల తిరుపతి యాదవ్, ప్రధాన కార్యదర్శి కావలి నరసింహులు, ఇతరులు మట్ట వెంకటేష్ గౌడ్, దూడల శివకుమార్ యాదవ్, ఇరముని రాజు, తుప్పరి కుమార్, మంగలి నరేష్, జంగారి జంగయ్య, కందూరి ముఖేందర్ గౌడ్, చాకలి కృష్ణ, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ జంగారెడ్డి నరసింహులు, తుప్పరి శేఖర్, కావలి యాదయ్య, జంగారి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రవేట్ స్కూల్ బస్సులు అన్ని రకాల ధ్రువపత్రాలు కలిగి ఉండాలి.

### జగిత్యాల జిల్లా రవాణా శాఖ అధికారి భద్రు నాయక్




ప్రజా గొంతుక ప్రతినిధి,కోరుట్ల కోరుట్ల యూనిట్ ఆఫీస్ పరిధిలో గల కోరుట్ల, మేడిపల్లి, కథలాపూర్, మెట్పల్లి, ఇబ్రహీంపట్నం, మల్లాపూర్ మండలాల ప్రవేట్ స్కూల్ యాజమాన్యాలు సకాలంలో స్కూల్ వాహన పత్రాలు చేసుకోవాలని జిల్లా రవాణా శాఖ అధికారి భద్రు నాయక్ తెలిపారు . శనివారం రోజున కోరుట్ల రవాణా శాఖ కార్యాలయంలో లో కోరుట్ల యూనిట్ ఆఫీస్ పరిధిలోగల స్కూల్ యాజమాన్యాలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రవాణా శాఖ అధికారి భద్రు నాయక్ మాట్లాడుతూ ప్రవేట్ స్కూల్ బస్సులకు సంబంధించి వాహనాలను ఫిట్నెస్, పర్మిట్, రిజిస్ట్రేషన్, పొల్యూషన్, టాక్స్ మరియు వాహన డ్రైవర్ కు తగిన అర్హతలు గల లైసెన్సు కలిగి ఉండాలని కోరారు. ప్రవేట్ స్కూల్ బస్సులో హెవీ లైసెన్స్ పొంది కనీసం ఐదు సంవత్సరాల అనుభవం కలిగిన డ్రైవర్ల మాత్రమే ఉపయోగించుకోవాలని, ప్రవేట్ స్కూల్ బస్ నడిపేందుకు డ్రైవర్లు 60 సంవత్సరాల పైబడిన వారు ఉండకూడదని, ప్రవేట్ స్కూల్ బస్సుల్లో మెడికల్ ఎమర్జెన్సీ ఫస్ట్ అండ్ కిడ్స్, ఫైర్ ఎగ్జిట్స్ తప్పక కలిగి ఉండాలని తెలిపారు.స్కూల్ బస్సుల పట్ల స్కూల్ యాజమాన్యాలు జాగ్రత్తలు తీసుకోవాలని, బస్సుల యొక్క ఫిట్నెస్, ఇన్సూరెన్స్ బస్సుకు సంబంధిత ధ్రువపత్రాలు సకాలంలో కలిగి ఉండాలని లేకుంటే స్కూల్ బస్సుల పట్ల కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, కానిస్టేబుల్స్ గిరీష్,వజ్ర ,రవాణా శాఖ సిబ్బంది ,వివిధ పాఠశాల యాజమాన్యాలు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంవిధాన్ బచావో కార్యక్రమం.



శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,మే 19 : మెదక్ జిల్లా. మండల కేంద్రమైన శివంపేట గోమారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన సంవిధాన్ బచావో కార్యక్రమాన్ని మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథిగా నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి హాజరై భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. అలాగే కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు మండల అధ్యక్షుని దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని గోమారం గ్రామంలోని గల ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మనదంలోని పలువురు నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. హాజరైన వారిలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్, మండల అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా, కొడకంచి శ్రీనివాస్ గౌడ్, సుధీర్ రెడ్డి, గోమారం తాజా మాజీ సర్పంచ్ లావణ్య మాధవరెడ్డి, మండల పిఎసిఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి, మాజీ జెడ్పిటిసి కమలాపూర్ సింగ్, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు తిరుపతి రాథోడ్, మాజీ జెడ్పిటిసి లక్ష్మీకాంతం, దొంతి గ్రామ అధ్యక్షులు బనగారి శ్రీను తదితరులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

## దశదిన కార్యక్రమం లో పాల్గొన్న జెనసేన నాయకులు

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావుఎర్రుపాలెం మండలం జనసేన పార్టీ మండల కోఆర్డినేటర్ మిరియాల నాగేశ్వరరావు ఇటీవల అకాల మరణం చెందగా వారి దశ దినకర్మలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలవేసి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించిన జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు తాళ్లూరి డేవిడ్. ఈ సందర్భంగా డేవిడ్ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అదే విధంగా పార్టీ అన్ని విధాలుగా వారి కుటుంబానికి సహాయ సహకారాలు అందిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు అనుముల నరేష్, భరత్ గంధం ఆనంద్ బిజెపి నాయకులు దేవరకొండ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.






# నేడు తిరంగా ర్యాలీ విజయవంతం చేద్దాం

### పాపన్నపేట మండలభాజపా అధ్యక్షుడు సంతోష్

ప్రజాగొంతుక(పాపన్నపేట మే 19) భారత సైనికులు పాకిస్తాన్ జరిపిన దాడిలో విజయం సాధించిన సందర్భంగా భారతదేశ వ్యాప్తంగా తిరంగా ఏక్తా ర్యాలీ లు నిర్వహించడం జరుగుతుంది. అందులో భాగంగా మెదక్ జిల్లా కేంద్రంలో నేడు సాయంత్రం 5 గంటలకు స్థానిక గుల్షన్ క్లబ్ నుండి శివాజీ చౌక్ వరకు తిరంగా ర్యాలీ నిర్వహించడం జరుగుతుంది. అందుకుగాను పాపన్నపేట మండల బిజెపి నాయకులు సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ రేపు జరగబోయే తిరంగా ర్యాలీకి మండలం నుండి భారీ సంఖ్యలో పార్టీలకు అతీతంగా భారతదేశం ఐక్యమత్యాన్ని చాటుతూ అన్ని యువజన సంఘాలు అన్ని పార్టీల నాయకులు యువకులు అందరూ కూడా భారీ సంఖ్యలో మెదక్ విజయోత్సవ తిరంగా ర్యాలీ కొరకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు బైండ్ల సత్యనారాయణ జిల్లా నాయకులు బి కొండ రాములు గారు మండల పార్టీ అధ్యక్షులు వడ్ల సంతోష్ చారి ప్రధాన కార్యదర్శిలు నాగభూషణం శ్రీధర్ రావు మైనార్టీ మోర్చా అద్యక్షులు గౌస్ మండల ఉపాధ్యక్షులు కోళల మల్లేశం వడ్ల బాగేష్, వడ్ల చంద్రశేఖర్ నాయకులు సీతానగర్ మల్లేష్ భూత్ అధ్యక్షులు రాజు తాడేపు శేఖర్ దుర్గయ్య మోహన్రావు శంకరయ్య ప్రభు యాదగిరి తదితరులు పాల్గొన్నారు. ఆ తదుపరి కొత్తగా మండల పార్టీ అధ్యక్షులుగా ఎన్నికైన సంతోష్ చారి గారికి బిజెపి మండల నాయకులు సత్కరించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.



# ఆదర్శ నేతల ఉద్యమస్ఫూర్తితో ఉద్యమించాలి



ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: ఆదర్శ నేతలు పుచ్చలపల్లి సుందరయ్య, యలమంచి సీతారామయ్య ల ఉద్యమస్ఫూర్తితో సిపిఎం కార్యకర్తలు ఉద్యమించాలని డిసిసిబి మాజీ చైర్మన్, సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు యలమంచి రవికుమార్ పిలుపునిచ్చారు. సోమవారం స్వాతంత్ర సమరయోధుడు తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు నిరంతరం పీడిత ప్రజల కోసం పోరాడిన ఆదర్శ నేత అమరజీవి కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య, యలమంచిలి సీతారామయ్య వర్ధంతి కార్యక్రమాలను ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మీ నగరంలోని ఎస్బిఐ బ్యాంక్ ఎదురుగా ఉన్న యలమంచి సీతారామయ్య, గుడ్ల శివరావు స్మారక స్తూపాల వద్ద పుచ్చలపల్లి సుందరయ్య, యలమంచి సీతారామయ్య చిత్రపటాలకు ఆయన పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా యలమంచి రవికుమార్ మాట్లాడుతూ దేశ స్వాతంత్రోద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించడమే కాకుండా వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో నిజాం నవాబులకు వ్యతిరేకంగా పోరాడి 10 లక్షల ఎకరాల భూములను పేద ప్రజలకు పంపిణీ చేసిన యోధుడు కామ్రేడ్ సుందరయ్య అని గుర్తు చేశారు, పీడిత ప్రజల కోసం తన ఆస్తులు భూములను దానం చేసి సమాజం కోసం పిల్లల్ని కూడా వద్దనుకున్న ఆదర్శనేత పుచ్చలపల్లి సుందరయ్య అని అన్నారు, ప్రజా ప్రతినిధుల పదవులను అనుభవించినప్పటికీ ఆడంబరాలకు పోకుండా సైకిల్ పైనే పార్లమెంటుకు వెళ్లి పేద ప్రజల సమస్యలను చట్ట సభలలో చర్చించిన మహోన్నత నేత కామ్రేడ్ సుందరయ్య అని అన్నారు, చట్ట సభలలో వ్యక్తులపై వ్యక్తిగత విమర్శలు చేయకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకొస్తున్న విధానాల ప్రాతిపదికగా అర్థవంతమైన రీతిలో ప్రజా సమస్యలను చర్చించి పార్లమెంటును ప్రజా సమస్యల చర్చా వేదికగా మాట్లాడేవారని అన్నారు. అగ్రకులంలో పుట్టినప్పటికీ వివక్షకు అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాడి దళిత చేత ఆలయ ప్రవేశాలు చేయించి, సహపంక్తి భోజనాలు నిర్వహించిన ఆదర్శ నేత సుందరయ్య అని కొనియాడారు, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మండల కార్యదర్శి కారం పుల్లయ్య మాట్లాడుతూ పుచ్చలపల్లి సుందరయ్య గారితో పాటు యలమంచి సీతారామయ్య 18వ వర్ధంతి రెండు వర్ధంతి సభలు జరపడం జరిగిందని ఇద్దరు నాయకులు సమాజంలో వస్తున్న మార్పులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకొస్తున్న చట్టాలను అధ్యయనం చేసి ప్రజలను పోరాటాల్లోకి తీసుకువచ్చి వారిని చైతన్యం చేశారని అన్నారు , నీటి వనరులను వినియోగం, భూమిపై ఉన్న సహజ వనరులు ప్రజలందరివని సంపద వికేంద్రీకరణ జరగాలని దున్నేవాడికే భూమి ఇవ్వాలని ప్రజల కోసం భూ పోరాటాలు చేసిన మహోన్నత నేతలు సుందరయ్య , సీతారామయ్య ల స్ఫూర్తితో ఆర్థిక సామాజిక రాజకీయ అసమానతలు లేని సమాజం కోసం చేసే పోరాటాలకు ప్రజలు సిద్ధం కావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు, యలమంచి సీతారామయ్య భద్రాచలం డివిజన్లో ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న అనేక అభివృద్ధి కార్యక్రమంలో ముందుండి పనిచేసిన మహా గొప్ప నాయకుడు అని కూలిపోరాటాల్లో వ్యవసాయ కార్మికుల తరపున పోరాడిన నేత అని గుర్తు చేశారు దుమ్ముగూడెం మండలంలో ఉన్న కాలంలో సిపిఎం పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు యలమంచి వంశీకృష్ణ అధ్యక్షతన జరిగింది, పాల్గొన్న నాయకులు కార్యకర్తలు సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మర్మం చంద్రయ్య, కొర్స చిలకమ్మ, మండల కార్యదర్శి వర్గ సభ్యులు యలమంచి శ్రీను బాబు, సీనియర్ నాయకులు బొల్లి సూర్యచంద్రరావు, మండల కార్యదర్శి వర్గ సభ్యులు, కొడాలి లోకేష్ బాబు,బొల్లి సత్యనారాయణ, కొమరం చంటి,వాగే ఖాదర్ బాబు, సున్నం నరసింహ చారి, సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ తెల్లం ధర్మయ్య, మహమ్మద్ బేగు, సోడి రాంబాబు,యనబోయిన వెంకట నరసయ్య, కాక కృష్ణ, గుడ్ల రామ్మోహన్ రెడ్డి, కల్లూరి వీరభద్రం, కల్లూరి దేవి, లక్ష్మయ్య, గుడ్ల సాయి రెడ్డి, మాజీ ఎంపీటీ సిల్వ కుమార్, అచ్చిరాజు, బిల్లపాటి రంగారెడ్డి, సరియం ప్రసాద్,వార్సా చిన్నారావు, బైరెడ్డి సతీష్, హుస్సేన్, ప్రేమ్ కుమార్, నరసింహారావు, గణేష్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## దళిత రత్న అవార్డు అందుకున్న
# దత్రపు నరేష్ కుమార్



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం రాష్ట్ర ప్రభుత్వం సాంఘిక సంక్షేమ శాఖ ఇచ్చే దళిత రత్న అవార్డును ఈ సంవత్సరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 134వ జయంతి ఉత్సవాల సందర్భంగా జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం పోచన్నపేట గ్రామానికి చెందిన న్యాయవాది,కాంగ్రెస్ నాయకులు దత్రపు నరేష్ కుమార్ కు సోమవారము హైదరాబాదులోని క్లాసిక్ గార్డెన్ లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్,బాబు జగ్జీవన్ రావ్ ల జయంతి ఉత్సవాల కమిటీ రాష్ట్ర చైర్మన్ ఇటుక రాజు మాదిగ ,కరెన్సీ పై అంబేద్కర్ ఫోటో సాధన సమితి జాతీయ అధ్యక్షులు జేరిపోతుల పరుశురాం, మాదిగ మహిళా సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షురాలు పాలడుగు మేరీ మాదిగ చేతుల మీదుగా దళిత రత్న అవార్డు అందచేశారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవముల సందర్భంగా ప్రతి సంవత్సరం రాష్ట్రవ్యాప్తంగా దళిత సమస్యలపై అంబేద్కర్ ఆలోచన విధానాన్ని ముందుకు తీసుకువెళ్లే విధంగా పనిచేస్తున్న అత్యుత్తమ వ్యక్తులను గుర్తించి ఈ అవార్డు అందజేస్తారు.ఈ సందర్భంగా దళిత రత్న అవార్డు గ్రహీత నరేష్ కుమార్ మాట్లాడుతూ భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచన విధానంలో పని చేస్తూ దళిత సమస్యలపై గత రెండు దశాబ్దాలకు పైగా పోరాడుతున్న నన్ను గుర్తించి నాకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక దళిత రత్న అవార్డు అందజేసిందన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాబు జగ్జీవన్ రావ్ ఉత్సవ కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు,



# కేసిరెడ్డిపల్లిలో ఘనంగా హనుమాన్ శోభాయాత్ర.



ప్రజా గొంతుక ప్రతినిదిబచ్చన్నపేట మండలం.బచ్చన్నపేట మండలంలోని కేసిరెడ్డిపల్లి గ్రామంలో అంగరంగ వైభవంగా హనుమాన్ శోభాయాత్రను ఘనంగా నిర్వహించారు. శోభాయాత్రలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. జైశ్రీరాం.. జైజై శ్రీరాం.. రామలక్ష్మణ జానకీ.. జై బోలో హనుమాన్‌కీ అంటూ భక్తుల నినాదాలతో రామ, హనుమంతుల నామస్మరణ మార్మోగింది. గ్రామంలో తమ ఇళ్ల ముందు భక్తులు మంగళ హారతులతో, కొబ్బరికాయలతో స్వామి వారికి స్వాగతం పలికారు. అనంతరం మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ ప్రాంగణంలో అన్నదానం చేశారు. స్వామి మాలదరణ ధరించిన స్వాముల ఆట పాటలు పలువురిని ఆకట్టుకున్నాయి. శోభాయాత్రలో గురు స్వామి యసరేణి శ్రీనివాస్, స్వాములు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# రాజకీయాలకే వన్నె తెచ్చిన మహేష్ గుప్తా.



శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,మే 19: మెదక్ జిల్లా జెడ్పిటిసి ఎన్నికల్లో రాష్ట్రంలోనే అత్యధిక మెజార్టీ సాధించిన రెండవ జడ్పిటిసిగా చెరగని ముద్ర వేసిన యువ నాయకుడు పబ్బ మహేష్ గుప్తా. అనేక సంక్షేమ కార్యక్రమాలను, పార్టీలకు అతీతంగా మండల ప్రజలకు కాక, తాలూకా జిల్లా స్థాయిలో కూడా నిర్విరామంగా తన సొంత నిధులతో సేవా కార్యక్రమాలను కొనసాగించడం జిల్లాకే శుభ పరిణామంగా చెప్పుకోవచ్చు. నేటి కాలంలో రాజకీయ నాయకులు అంటే ఎన్నికలు వచ్చాయా గెలిచామా అనే చందనంగా ఉన్న కాలంలో, పదవి లేకున్నా కానీ, పదవిలో ఉన్నా కానీ ప్రజల యోగక్షేమ నేతలకు ముఖ్యమని అనునిత్యం ప్రజాసేవకై పరితపిస్తున్న నాయకుడు. రాజకీయాలలో ఎంతో మంది అగ్ర నేతలను చూసినప్పటికీ, ప్రజలకు సేవ చేసే గుణం కొందరికే ఉందనడంలో అతిశయోక్తి లేదు. తను గెలిపించిన ప్రజలకు రుణం తీర్చుకోవడంలో మహేష్ గుప్తకు సాటిలేరు,రాలేరు, రాబోరని చెప్పుకోవచ్చు. అతి తక్కువ కాలంలోనే మండల వ్యాప్తంగా,నియోజకవర్గ వ్యాప్తంగా, జిల్లా వ్యాప్తంగా పబ్బ మహేష్ గుప్త పేరు తెలియని వారంటూ ఉండరు. భవిష్యత్తులో ఎన్నో ఉన్నత పదవులను అధిరోహించి ప్రజలకు సేవ చేసే భాగ్యాన్ని మరింత కల్పించాలని మహేష్ గుప్తా అభిమానులు,శ్రేయోభిలాషులు కోరుకుంటున్నారు.

# వినాయక మార్ట్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న జంగిటి విద్యనాథ్..

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా, బచ్చన్నపేట మండల కేంద్రంలో ప్రధాన చౌరస్తాలో వినాయక మార్ట్ గొప్ప ప్రారంభోత్సవం లో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి జంగిటి విద్యనాథ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వయం ఉపాధితో కష్టపడి వ్యాపార రంగాలలో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. కష్టమర్ల మన్నన పొందాలని కోరారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి అల్వాల ఎల్లయ్య, జిల్లా సందీప్,బచ్చన్నపేట టౌన్ అధ్యక్షుడు కోడూరి మహాత్మ చారి, బాలకిషన్ గౌడ్ ,గుర్రపు బాలరాజు, చెరుకూరి శ్రీనివాస్, దిడిగా రమేష్, భాస్కర్ సిద్ధులు, కర్ణాకర్, గణపతి, ఈ ప్రాంత ప్రజలు తదితరులు ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు.




# అక్రమంగా నిల్వ చేసిన
# రేషన్ బియ్యం పట్టివేత



ప్రజాగొంతుక,చౌడాపూర్:మండల కేంద్రంలో అక్రమంగా తరలిస్తున్న ఐదు క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పట్టుకున్నట్లు కులకచర్ల,చౌడాపూర్ ఉమ్మడి మండలాల పోలీసులు తెలిపారు.సోమవారం రోజున చౌడాపూర్ మండల కేంద్రంలో విశ్వసనీయ సమాచారం మేరకు రైడ్ చేయగా చించెట్టి చంద్రశేఖర్ అనే వ్యక్తి తన గోదాంలో అక్రమంగా నిల్వ చేసిన ఐదు క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని గుర్తించి సీజ్ చేసి చంద్రశేఖర్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రమేశ్ తెలిపారు.సీజ్ చేసిన రేషన్ బియ్యాన్ని సివిల్ సప్లైయ్ అధికారులకు అప్పగించినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం ద్వారా అందించే రేషన్ బియ్యాన్ని అక్రమంగా కొనుగోలు చేయడం,విక్రయించడం చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.

# తిరంగా యాత్ర లో పాల్గొన్న నాయకులు...




ప్రజా గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా బచ్చన్నపేట పాకిస్తాన్ మీద త్రివిధ దళాలు చేపట్టిన ఆపరేషన్ సిందూర్ ను విజయవంతం చేసినందుకు ఆర్మీ జవాన్లకు సంఘీభావంగా జిల్లా కేంద్రం జనగామ పట్టణంలోని తిరంగా యాత్ర నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ , ఆధ్వర్యంలో దిగ్విజయంగ నిర్వహించారు ఈ కార్యక్రమానికి బచ్చన్నపేట బిజెపి మండల అధ్యక్షుడు బంగారు మహేష్, జిల్లా అధికార ప్రతినిధి సద్ది సోమిరెడ్డి మండల ప్రధాన కార్యదర్శి జలంధర్ మండల ఉపాధ్యక్షులు చక్రపాణి ప్రవీణ్ రమేష్,మరియు సీనియర్ నాయకులు పెండెం నాగేష్ జూకంటి గణేష్ బిజెపి శ్రేణులు భారీగా తరలి వెళ్లారు.